## మార్గదర్శి స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కృష్ణ (గౌతమ్ న్యూస్): మండలంలోని గుడేబల్లూర్ గ్రామంలో మార్గదర్శి స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు నృత్యాలతో కోలాటం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి నరసింహులు మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహల్లాద రెడ్డి మాగనూరు మార్గదర్శి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ రెడ్డి పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు పూజారి లక్ష్మన్న పాఠశాల ప్రిన్సిపాల్ భీమ్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత ఉపాధ్యాయులు చైతన్య లలిత అంబు రేణుక మహేశ్వరి నికిత సానియా ఉపాధ్యాయులు లక్ష్మణ్ నవీన్ కుమార్ రెడ్డి గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది



## మొక్కల రాజశేఖర్ ను ఘనంగా సత్కరించి సన్మానించిన

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలోని రామవరం ప్రాంతానికి చెందిన సింగరేణి కార్మికుడు కొట్టూరి నర్వి రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్ ను ఇటీవల భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆకాశవాణిలో "మనకి బాత్"114 వ ఎపిసోడ్ ప్రసంగంలో పర్యావరణాన్ని రక్షించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మొక్కల రాజశేఖర్ రోజుకో మొక్క నాటుతూ సుమారు 1552 మొక్కలు నాటడం జరిగిందని ప్రశంసించడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తన కార్యాలయంలో రాజశేఖర్ ను ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సంజీవరావు,పర్యావరణ పరిరక్షకులు మహమ్మద్ దస్తగిరి, లగడపాటి రమేష్ చంద్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథవాలే) జిల్లా అధ్యక్షుడు కోట శివశంకర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆర్పిఐ పార్టీ 67 సంవత్సరాలు పూర్తి చేసుకొని 68వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్ పి ఐ పార్టీ 68వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా( ఆర్.పి.ఐ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోట శివ శంకర్ మాట్లాడుతూ అణగారిన ప్రజల హక్కుల కోసం మనకంటూ ఒక పార్టీ ఉండాలని మన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు అగ్రవర్ణ పార్టీలకు ఊడిగం చేయొద్దని ఎవరి దయా దక్షిణ్యాల మీద పదవులు పొందకూడదని మన ఓటు మన రాజ్యం అనే నినాదంతో రాజ్యాధికారం కోసం అంబేద్కర్ మరణాంతరం అంబేద్కర్ అనుచరులు ఆర్.పి.ఐ పార్టీని స్థాపించడం జరిగిందని ఆ పార్టీ విజయవంతంగా 67 సంవత్సరాలు పూర్తి చేసుకొని 68వ పుట్టినరోజు సందర్భంగా మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పార్టీలో చేరాలని అంబేద్కర్ ఆశయ సాధన కోసం సమ సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ ఆర్పిఐ పార్టీలో అందరూ చేరి ఆర్పిఐ పార్టీలో సభ్యత్వం తీసుకొని పార్టీని బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి అందరూ కృషి చేయాలన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం

## జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రెడ్డి, దేవానంద్



చేగుంట(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ జిల్లా ఉపాధ్యక్షులుగా ర్యావ శ్రీధర్ రెడ్డి పీడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రంగంపేట, కోల్చారాం మండలం , పుల్లబోయిన దేవానంద్ పీడీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముస్లాపూర్, అల్లాదుర్గ్ మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు, విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని వారు తెలియజేశారు.

## బీసీ కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి నీ కలిసిన ఆర్టీఐ కమిటీ



హైదరాబాద్ ఎల్.బి నగర్ (గౌతమ్ న్యూస్): బీసీ కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి నీ వారి ఆఫీసులో ఆర్టిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు గురువారం కలిసి సన్మానించారు. సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బాలా లక్ష్మిని కోరారు. అక్టోబర్ నెల చివరలో నిర్వహించే ఆర్టీఐ ఆవిర్భావ వేడుకలకు మరియు అవగాహన సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు.రాష్ట్రంలో ప్రజలకు, విద్యార్థులకు ఆర్టిఐ అవగాహన సదస్సులు పెట్టి ప్రజలను మరింత చైతన్యవంతులను చేయాలని, దీనికి మీ సహాయ సహకారాలు కావాలని విన్నవించారు. దీనికి ఆమె ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పెట్టడం ప్రజలకు ఆర్టీఐ గురించి వివరించే కార్యక్రమం పెట్టడం చాలా బాగుంటుందని ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ బృందం ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తపస్ నర్సాపూర్ డివిజన్ ఇంచార్జిగా నాయిని నరేందర్ గౌడ్



చేగుంట(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నర్సాపూర్ డివిజన్ ఇన్చార్జిగా నాయిని నరేందర్ గౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముర్రాజ్ పల్లి, కౌడిపల్లి మండలం ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ నర్సాపూర్ డివిజన్ లో తపస్ అభివృద్ధికి కృషి చేస్తానని, రాష్ట్ర, జిల్లా ఆదేశాలను పాటిస్తూ, విద్యా, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు.

## కొల్చారం మండలంలో టిడిపి పార్టీకి తిరుగులేని నాయకుడు గోకని ధర్మ గౌడ్ .....

### కొల్చారం మండలంలో..
### మచ్చలేని నాయకుడు...కొల్చారంలోని ..చురకమైన పాత్ర పోషించిన రంగంపేట..... ధర్మగౌడ్....
### ( ముత్తయ్య రిపోర్టర్)





మెదక్ (గౌతమ్ న్యూస్): రాజకీయ చరిత్రలోనే కొల్చారం మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీని స్థాపించిన ఎన్టీ రామారావు హయాంలోదాదాపు 40 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీతో రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన గోకని ధర్మాగౌడ్ అంటేనే ఒక ధర్మాత్ముడు. అతనికి అవినీతి, అన్యాయం అనే రాజకీయం లేకుండా పెద్దచదువులు చదవకున్నా కూడా తనదైన శైలిలో రంగంపేట గ్రామంలో మొట్టమొదటి ఎస్సీ, బీసీ కాలనీ, శివాజీనగర్ బస్ స్టాండ్ ఏరియా కాలనీ, బుడగ జంగంకాలనీలకు శ్రీకారం చుట్టి ఎలాంటి అవినీతికి పాల్పడకుండా నీతితో నిజాయితీగా తనదైన శైలిలో గ్రామ వార్డు సభ్యుడుగా,ఉప సర్పంచ్, సర్పంచ్ గా, ఎంపీటీసీగా, కొల్చారం మండలం వైస్ ఎంపీపీగా నిజాయితీగా పేదల పక్షాన నిలబడి ప్రజా అభ్యున్నతేదేంగా ప్రముఖవ్యాపార కేంద్రమైన రంగంపేటలో మొట్టమొదటిసారిగా మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ధర్మ గౌడ్ సొంత స్థలాన్ని ఇచ్చి హాస్పిటల్ కట్టించారు. రంగంపేట గ్రామంలో 60 వేల లీటర్ల సామర్థ్యం గల ఊరికి సరిపడే విధంగా వాటర్ ట్యాంక్ నిర్మించిన ఘనత ఆయనదే,80 సంవత్సరాల వయసు దాటిన ఆయన ఒక మహోన్నతమైన వ్యక్తి రంగంపేట గ్రామానికి అనడంలో ఎలాంటి సందేహం లేదు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేపట్టిన వేళ అదే సమయంలో అమెరికా నుండి వచ్చిన ప్రస్తుతం మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, తండ్రి మైనంపల్లి హనుమంతరావు రామాయంపేట నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడిన తరుణంలో పక్షాన నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారాన్ని కొనసాగించి గెలిపించిన నాయకుడు గోకని ధర్మ గౌడ్, ప్రస్తుతం నడుస్తున్న రాజకీయాలకు ఆయన పదవుల్లో ఉన్న అంతకాలం ప్రతి కుటుంబాన్ని మేలుకోరుతూ గ్రామాని కవన్నెతెచ్చిన మహానుభావుడు ఇప్పుడున్న రాజకీయాల్లో పట్టి చూస్తే అతను మేధావి, తనకు తానే సాటి, ప్రాణం మించిపనిచేసిన నాయకుడు రంగంపేటలోనే లేదు. అనడానికి మార్గదర్శకుడు. గ్రామానికి ఒక నిదర్శనం ఒక రూపాయి ఆశించకుండా పనిచేసి ధర్మగౌడ్ ఆదర్శంగా నిలిచారు. ధర్మగౌడ్ ఆత్మ శాంతి చేకూరాలని స్వర్గ ప్రాప్తి పొందాలని రంగంపేట ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు కాముని శ్రీనివాస్,పద్మ బిక్షపతి నేత, వంజరి ఆంజనేయులు, గాండ్ల కృష్ణ, బండి నాగయ్య, ఉసికె బిక్షపతి, పిఎస్పీఎస్ అటెండర్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు.

### మైనంపల్లి హనుమంతరావుకు..

ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తండ్రి మైనంపల్లి హనుమంతరావు గతంలో రామాయంపేట అసెంబ్లీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు కొల్చారం మండలంలో టిడిపి నుంచి ప్రచారంలో చురకైన పాత్ర పోషించిన నాయకుడు గోకని ధర్మ గౌడ్. అలాగే టిడిపి పార్టీ నుంచి కొల్చారం మండలం అంసన్ పల్లి గ్రామానికి చెందిన దేవర వాసుదేవారావు కూడా టిడిపి పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీచేశారు. అప్పట్లో కూడా కొల్చారం మండలంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తెచ్చి ఎన్ని ఆటంకాలు ఎదురైనా మచ్చలేని నాయకునిగా, కొల్చారం మండలంలో మనసున్న మహారాజుగా పేరు తెచ్చుకున్న నాయకుడు ధర్మ గౌడ్ అని చెప్పుకోవచ్చు. టిడిపి మాజీ మంత్రి కరణం రామ్ చంద్రావుకు అత్యంత సన్నిహితుడు గోకుని ధర్మగౌడ్ తెలుగుదేశం పార్టీ నుండి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగ పనిచేసిన కరణం రాంచంద్రావుకు గోకని ధర్మగౌడ్ అత్యంత సన్నితుడుగా ఉండేవాడు. అలాగే కర్ణం రామచంద్రా రావు సహాయంతో కొల్చారం మండలానికి వివిధ కార్యక్రమాలు చేపించిన ఘనత గోకనిధర్మ గౌడ్ కు దక్కుతుంది. మండలంలో వివిధ గ్రామాలలో కూడా వాటర్ ట్యాంకులు సిసి రోడ్లకు పంచాయతీల శాఖ మంత్రిగా ఉన్న కరణం రామచంద్ర సహాయంతో కొల్చారం మండలానికి పనులు చేశారు.

కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ జైపాల్ కు అత్యంత సన్నిహితుడు ధర్మ గౌడ్....

మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గామని జైపాల్ కు రంగంపేట మాజీ సర్పంచ్ గోకని ధర్మ గౌడ్ పాత్రికేయుడు గామని జైపాల్ కు అత్యంత సన్నిహితంగా ఉండేవాడని జర్నలిస్ట్ జైపాల్ తెలిపారు. అంతేకాకుండా అప్పట్లో కొల్చారం మండలంలో అప్పట్లో కొల్చారం




మండలానికి సుమారు ముగ్గురు మంది విలేకరులు ఉండేవారని జైపాల్ తెలిపారు. మండల అభివృద్ధి కోసం పనిచేసిన గోకని ధర్మ గౌడ్ కు " జర్నలిస్టు జ్వాల " ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్ గామని జైపాల్ గోకని ధర్మ గౌడ్ కు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని తెలిపారు.

## కొత్తగూడెం ఏరియాలో స్పెషల్ కంపెయిన్ 4.0 రెండవ దశ కార్యక్రమంను ప్రారంభించిన

### కొత్తగూడెం ఏరియా సింగరేణి జిఎం ఎం. షాలెం రాజు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం సింగరేణి వ్యాప్తంగా స్పెషల్ కంపెయిన్ 4.0 రెండవ దశ కార్యక్రమంను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఎస్.బి.ఐ బ్యాంక్ లైన్ నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరుకావడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సిఎండి ఎన్ బలరాం దిశా నిర్దేశాలతో సింగరేణి వ్యాప్తంగా ఈ నెల సెప్టెంబర్ 16 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు ప్రిపరేటరీ ఫేస్ (సన్నాహక దశ) స్వచ్చతా పై వివిధ కార్యక్రమానికి పిలుపు నిచ్చారని అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని అన్ని గనులు, డిస్పెన్సరీలలో,డిపార్ట్మెంట్లలో, ఆఫీసులలో స్వచ్చత, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం క్లీన్లెస్ ఆఫ్ సైట్స్ ఫర్ స్పేస్ మేనేజ్మెంట్ అండ్ బ్యూటీఫికేషన్ ఆఫ్ ఆఫీసెస్ అని తెలియజేసారు. అనంతరం అక్టోబర్ మాసం 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఇంప్లిమెంటేషన్ ఫేస్ (ఆచరణ దశ) గా వివిధ స్వచ్చత కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగా ఈరోజు రుద్రంపూర్ ఎస్.బి.ఐ బ్యాంక్ లైన్ నందు ఈ స్వచ్చత కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అధికారులు అందరితో కలిసి పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు అలాగే అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే వారి ఇంటి యందు, పనిచేసే స్థలాలు, కార్యాలయాల యందు మరియు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెట్లను పెంచాలని తద్వారా పర్యావరణమును సమతుల్యం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా పని వద్ద, ఇంటి వద్ద పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ నివారణ, ప్రచారము వంటి మొదలుగు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే స్వచ్ఛత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు ఏఐటియుసి యూనియన్ ప్రతినిధి జీ. వీరస్వామి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ సిహెచ్ సాగర్, ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎస్. సదానందం, ఎన్.యోహాన్, ఎం.మురళి, అచ్యుతరామయ్య, బి మాధవ్, కే.శేషాశ్రీ, బి.తౌర్య ఇతర అధికారులు మరియు కాంట్రాక్ట్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సింహులపేట మండల కేంద్రంలో బతుకమ్మ విగ్రహం ఆవిష్కరించిన భూపాల్ నాయక్

### నర్సింహులపేట ఆడపడుచులకి ఏ కష్టం వచ్చినా అన్నగా అండగా ఉంటా ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలి



మహబూబాబాద్ (గౌతమ్ న్యూస్): నర్సింహులపేట మండలం కేంద్రంలో కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్ స్వంత ఖర్చుతో ఏర్పాటుచేసిన బతుకమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల కేంద్రంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నఆయన మాట్లాడుతూ నేటి నుంచి తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులందరూ ఎంతో సంబురంగా జరుపుకునే బతుకమ్మ పండగ తెలంగాణ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైనదని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ...తీరొక్క పువ్వులను దేవతా స్వరూపంగా భావించి పూజించే ఏకైక పండుగ మన బతుకమ్మ అని భూపాల్ నాయక్ అన్నారు. తెలంగాణ సంస్కృతికి చిహ్నం, తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య ప్రతిరూపం మన బతుకమ్మ అని ఆయన పేర్కొన్నారు. ఆట, పాటలతో, ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ ఆడబిడ్డలందరూ బతుకమ్మ పండుగ జరుపుకోవాలని కోరుతూ ఎంగిలిపూల బతుకమ్మకు డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు భూపాల్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ సందర్భంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ఆడబిడ్డలు, పిల్లా, పాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రజలకు, ముఖ్యంగా ఆడపడుచులకు ఏ కష్టం వచ్చినా అన్నగా అండగా ఉంటానని భూపాల్ నాయక్ తెలిపారు. తొలత గ్రామ శివారులో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు మేళా తాళాలు, టపాసులు కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు, మహిళలు, భూపాల్ నాయక్ అభిమానులు, డోర్నకల్ నియోజకవర్గ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన డిజిటల్ కార్డు సర్వే

### కుటుంబ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ గురువారం జిల్లాలో ప్రారంభమైంది.డిజిటల్ కార్డు సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి సర్వేలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ డిజిటల్ కార్డు జారీ చేసేందుకు పైలెట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో ఏడు గ్రామాలు, మూడు మున్సిపాలిటీల లోని వార్డులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం లాల్ తండా పంచాయతీలో 171 కుటుంబాలు, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో 330 కుటుంబాలు, దమ్మపేట మండలం ఆళ్లపల్లి పంచాయతీలోని 175కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలో 178 కుటుంబాలు, అశ్వాపురం మండలం అశ్వాపురం మండలం చందర్లపాడు పంచాయతీ లోని 190 కుటుంబాలు, మణుగూరు మున్సిపాలిటీలోని ఆరవ వార్డులో 248 కుటుంబాలు, చర్ల మండలం పులిగుండాల గ్రామంలో 190 కుటుంబాలు, భద్రాచలం గ్రామ పంచాయతీలోని 9వ వార్డులో 280 కుటుంబాలు, దమ్మపేట మండలం ఆళ్లపల్లి గ్రామంలోని 175 కుటుంబాలు, ములకలపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామంలోని 178 కుటుంబాలు, ఇల్లందు మండలం పూబెల్లి పంచాయతీలోని 172 కుటుంబాలు మరియు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డులో 310 కుటుంబాలకు ఈ కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కుటుంబ డిజిటల్ కార్డ్ లో కుటుంబ వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వేలో కుటుంబ సభ్యుల పేర్లు, పుట్టిన తేదీ, యజమానితో గల సంబంధం తదితర వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలనిఅధికారులకు తెలిపారు. అదేవిధం గాకుటుంబంలో చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలని అదేవిధంగా కొత్తగా వివాహమై కుటుంబంలోకి వచ్చిన వివరాలను మరియు పిల్లల వివరాలను నమోదు చేయాలనితెలిపారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫోటో పొందుపరచాలని కలెక్టర్ తెలిపారు.ఈ సర్వేలో అదనపు కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు మరియుసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. సర్వేలో భాగంగా ఎటువంటి సందేహాలు వున్నా వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు.

# కొల్లాపూర్ లో బయటపడ్డ దొరల కుట్ర

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 59 వ బ్రహ్మోత్సవాలు





మక్తల్ **(గౌతమ్ న్యూస్):** స్థానిక బ్రాహ్మణ వాడిలో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 59 వ బ్రహ్మోత్సవాల భాగంగా ఈరోజు మచ్చ అవతారంలో దర్శనం ఇవ్వడం జరిగింది. ఈరోజు శేష వాహనం నిర్వహించడం జరిగింది. బ్రహ్మోత్సవాల భాగంగా అంకురార్పణ, ఆలయ ప్రధాన అర్చకులు శ్యామసుందరి జోషి ఇంటి నుంచి పుస్తకమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీ జోషి, కౌశిక్ దీక్షిత్, రాఘవేంద్ర చార్య దీక్షిత్ వెంకటేశా చారి, గోవిందరావు కులకర్ణి,శ్రవణ్ ఆచారి,విజయేంద్ర చారి,వివిధ భగవత్ భక్తులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని చేపట్టనున్న ధర్నా కార్యక్రమం




తొర్రూరు**(గౌతమ్ న్యూస్):** ఈ నెల 4 వ తారీఖున తొర్రురు మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని చేపట్టనున్న ధర్నా కార్యక్రమనికి మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొననున్నారు కావున ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించిన... రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి తీరుతాం 2 లక్షల రుణమాఫీ చేయిస్తాం రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం తొర్రురు మండల కేంద్రంలో చేపట్టనున్న ఈ ధర్నా కార్యక్రమానికి స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు

## తొర్రూరు పట్టణ కేంద్రంలో నూతన కాసం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో అపశృతి...



**(గౌతమ్ న్యూస్):** ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమండ్ల ఝాన్సి రెడ్డి. షాపింగ్ మాల్ ముందు ఏర్పాటు చేసిన వేదిక పై ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిన వేదిక. వేదిక పైన ఉన్న నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాలు కు గాయాలు. వేదిక పైకి ఎక్కువ మంది ఎక్కడంతో ఒక్కసారిగా కుప్పకూలిన వేదిక. ఝాన్సి రాజేందర్ ని పట్టణంలోని ప్రయివేట్ హాస్పిటల్ కు తరలింపు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



బయ్యారం**(గౌతమ్ న్యూస్):** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 08-10-2024 మంగళవారం మహబూబాబాద్ జిల్లాలోని ఏ బి పంక్షన్ హాల్ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ పి సుధీర్ రాంనాధ్ కేకెన్ తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జాబ్ మేళా పోస్టర్‌ను




విడుదల చేశారు. ఏ బి పంక్షన్ హాల్ మహబూబాబాద్ లో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాద్ తెలిపారు.గురువారం ఎస్పీ కార్యాలయంలో మెగా జాబ్ మేళాకు సంబంధించి పోస్టర్లను విడుదల చేసి, మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాకు చెందిన యువతీయువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళా నిరుద్యోగ యువత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.చాలా కంపెనీలకు పైగా పాల్గొంటాయని, కనీస వేతనం రూ.12 వేల నుంచి ఉంటుందన్నారు. పదో తరగతి, ఇంటర్, డిప్లమా, ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, పార్మసీ విద్యార్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. హాజరయ్యే అభ్యర్థులు పోస్టర్‌లోని స్కానర్‌ను స్కాన్ చేస్తే బయోడేటా ఫామ్ వస్తుందని, అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. బయోడేటా ఫామ్‌తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఏ ఎస్పీ చెన్నయ్య కోరారు.

## బయ్యారం జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

బయ్యారం**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ సంస్కృతి కి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని



తెలంగాణ రాష్ట్రం అంటేనే బతుకమ్మ పండుగ వేడుకలని, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కళాశాలలో ఎన్ఎస్-



ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాళ్లు స్నేహ సరిత ఆధ్వర్యంలో పిల్లలచేత బతుకమ్మ పండుగ నేపథ్యంను వివరించి,పూలతో బతుకమ్మ లను అలంకరించారు.అనంతరం కళాశాల ఆవరణంలో బతుకమ్మ ఆట పాటలతో సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ కే.సంతోష్ అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెండో రోజు బతుకమ్మ పండుగ సంబరాలు



టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** గురువారం కుంటల్ల గ్రామ పంచాయతీ బొడ్రాయి సెంటర్ నందు అంగరంగ వైభవంగా కోలాటాలతో డ్యాన్సులతో బతుకమ్మ పాటలతో అధిక సంఖ్యలో మహిళలు పిల్లలు పెద్దలు పాల్గొని బతుకమ్మ సంబరాలు విజయవంతంగా కొనసాగించారు

---

- గ్రంథాలయ చైర్మన్ ఎంపికలో మరో మోసం!!
- బలమైన నాయకుని అనగదొక్కిన జూపల్లి!!
- ప్రజల మనిషి పగిడాలను పక్కన పెట్టిన మంత్రి!!
- దసరా పండుగ తర్వాత కాంగ్రెస్ కు దంచుడే!?
- గ్రంథాలయ చైర్మన్ నియామకంలో పచ్చి మోసం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో అతి ప్రధానంగా చెప్పుకోదగ్గ నియోజకవర్గం కొల్లాపూర్ ఈ విషయాన్ని గత కొన్ని నెలల నుంచి గౌతమ్ న్యూస్ దినపత్రికల్లో కొల్లాపూర్ రాజకీయాల పైన బీసీలకు జరుగుతున్న అన్యాయాల పట్ల ఉన్నది ఉన్నట్లు ముక్కు చూటిగా ప్రత్యేక కథనాలను ప్రచురించి కనువిప్పు కలిగే విధంగా చేసినా కూడా తన పోకడను మానుకోలేదు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కొల్లాపూర్ నియోజక వర్గం మంత్రి జూపల్లి కృష్ణారావు తన ప్రతాపని మరోసారి బీసీల కులాలలోని సీనియర్ నాయకుల పైన ఆధిపత్యం చెలాయిస్తున్నట్లు బలమైన



విమర్శలు వస్తున్నాయి, ఇందుకు ప్రధాన కారణం వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా కొల్లాపూర్ నియోజక వర్గంలోని పానగల్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన గోవర్ధన్ సాగర్ అనే వ్యక్తిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, అంతా బాగుంది ప్రస్తుత గ్రంథాలయ చైర్మన్ గా నియమించబడ్డ గోవర్ధన్ నియోజకవర్గం కొల్లాపూర్ వనపర్తి నియోజకవర్గం జిల్లాల్లో పదవి పొందడం పట్ల వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి, వనపర్తి నియోజకవర్గం లో గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరు పొందిన ప్రస్తుత మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఓడించడానికి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన కృషి అంతా ఇంతా కాదు అయినా ఈ నియోజకవర్గానికి వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి దక్కకపోవడం పట్ల వనపర్తి కాంగ్రెస్ పార్టీలో తీవ్రమైన నిరసనలు వ్యతిరేకత ప్రారంభమైంది, వనపర్తి లో బలమైన బీసీ నాయకుడు విద్యార్థి సంఘం నుంచి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన శంకర్ ప్రసాద్ ప్రస్తుతం పీసీసీ డెలిగేటుగా పనిచేస్తున్నారు. కానీ ఆయనకు ఎలాంటి పద్ధతి ఇవ్వకపోయినా ఆయన మాత్రం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని చెప్పుకొస్తున్నారు, అది కేవలం ఆత్మగౌరవం ప్రకటన మాత్రమే అంటున్నారు బీసీలు, కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి పదవి ఆశించకుండా 42 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్రలో వనపర్తిలో ఆయన వివిధ అంచెల్లో పనిచేసిన కూడా ఆయనను గుర్తించకుండా గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల వనపర్తి నియోజకవర్గం లో బీసీలు అసంతృప్తితో రగిలిపోతున్నారు, ఆయనతోపాటు మరికొంతమంది వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూడా ఇప్పటికి కూడా పదవులు లేకపోయినా పార్టీ కోసం పనిచేస్తున్నారు, కానీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ మాజీ మంత్రి జిల్లెల్ల చిన్నారెడ్డి మంత్రం ఏమి పని చేయడం లేదని వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వనపర్తి జిల్లాలో కేవలం పానగల్ , వీపనగండ్ల, చిన్నంబావి మండలం మాత్రమే జిల్లా పరిధిలో ఉన్నాయి, అసెంబ్లీ విషయానికొస్తే పై మూడు మండలాలు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్నాయి, అయినా నాగర్ కర్నూల్ జిల్లాలో గ్రంథాలయ చైర్మన్ పదవి ఇవ్వవలసిన మంత్రి జూపల్లి కృష్ణారావు గత కొన్ని సంవత్సరాల నుంచి వనపర్తి నియోజకవర్గం పైన కన్ను వేసి గాలం వేసి రాజకీయాలు చేస్తున్నాడని వనపర్తి అధికార కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు అంటున్నారు., ఆయనకు సంబంధం లేని నియోజకవర్గంలో జోక్యం చేసుకొని కాంగ్రెస్ పార్టీని భ్రష్టు




పట్టించి మళ్లీ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన విషయాన్ని ఆ పార్టీ కోసం నిరంతరం పనిచేసిన కార్యకర్తలు నాయకులు అంతర్మాదంలో పడ్డారు, వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ బీసీ సామాజిక వర్గానికి చెందినప్పటికీ గతంలో ఎలాంటి ఎంపిటిసి పదవులు, సర్పంచ్ పదవులు, మండల స్థాయి పదవులు, రాజకీయ అనుభవం లేదని అలాంటి వ్యక్తికి జిల్లా స్థాయి పదవి ఇవ్వడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు, అయినా మంత్రి జూపల్లి కృష్ణారావు గోవర్ధన్ ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నియమించడం పట్ల వనపర్తి కొల్లాపూర్ రెండు నియోజకవర్గాల్లోని బీసీ ముదిరాజ్ వర్గం తోపాటు కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి, మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గమే కాక సమీప వనపర్తి నియోజకవర్గంలో కూడా తన రాజకీయ అధిపత్యాన్ని కొనసాగిస్తూ ఈ రాష్ట్రంలో ఇతర పార్టీల నుంచి ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలో జంపు చేయడం అధికారం చేపట్టడం పదవుల విషయంలో ప్రతి చిన్న విషయాలలో కూడా మంత్రి రాష్ట్రంలోనే చక్రం తిప్పుతున్నాడు అనే విషయం ప్రజల్లో బలంగా వినిపిస్తుంది, ఇటీవల రుణమాఫీ విషయంలో రైతు భరోసా విషయంలో మంత్రి జూపల్లి కృష్ణారావును ఇతర జిల్లాల్లో పర్యటిస్తున్న సందర్భంగా రైతులు నాడి



రోడ్డుపైన నిలబెట్టి ప్రశ్నించిన రోజులు ఇటీవల జరిగిన సంగతి అందరికీ తెలుసు, అయినప్పటికీ కొల్లాపూర్ నియోజక వర్గంలో బీసీ సామాజిక వర్గం ముదిరాజ్ కులానికి చెందిన ప్రజల మనిషిగా పేరుపొందిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డిని గత అసెంబ్లీ ఎన్నికల్లో అవసరాల కోసం వాడుకొని వదిలిపెట్టి వనపర్తి నియోజకవర్గానికి పరిమిత చేశారని విమర్శలు వస్తున్నాయి, వనపర్తి లో కూడా పగడాల శ్రీనివాసరెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో వనపర్తి శాసనసభ్యుడు మెగ్గారెడ్డి ఎంపీ మల్లురవి గెలుపు కోసం ఎంతో కృషి చేశారు, జూపల్లి కృష్ణారావు తో పాటు మెగారెడ్డిని గెలిపించడంలో కొల్లాపూర్ , వనపర్తి రెండు నియోజకవర్గాల్లో పలుకుబడి పొందిన ప్రజా డాక్టర్ ప్రజల మనిషి గా పేరు పొందిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డిని పక్కనపెట్టి పక్కకు నెట్టి వేస్తున్నారని రాజకీయంగా ఎదగకుండా అనుచివేసే ధోరణిలో మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ నియోజక వర్గంలో మరియు ఇతర నియోజకవర్గాలలో బీసీల పట్ల కక్షపూరితమైన చర్యలకు పాల్పడుతూ రాజకీయంగా ఎదగకుండా తనకు తొత్తులుగా పనిచేసే నాయకులకు పదవులు అప్పజెప్పుతున్నారని ఈ రెండు నియోజకవర్గాలలోని ముదిరాజులు బీసీ సామాజిక వర్గంలో అంచలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన నాయకులను పక్కనపెట్టి ఏమీ తెలవని వ్యక్తులకు పదవులు ఇవ్వడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు, కార్పొరేషన్ పదల్లో ఇతర పదవుల్లో బీసీల్లో బలమైన పలుకుబడి కలిగిన నాయకులు ఉన్నప్పటికీ పదవులు ఇవ్వకుండా రాజ్యమేలుతూ మంత్రి తన ప్రతాపని మరోసారి బయట పెట్టుకున్నట్లు బీసీలు ఆరోపిస్తున్నారు, బలహీనులకు తొత్తులుగా పనిచేసే వ్యక్తులకు జిల్లా స్థాయి పదవులు ఇస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో మిగిలిపోక తప్పదని ప్రజలు అంటున్నారు, దీనికి ప్రధానంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి శాసనసభ్యులు మెగారెడ్డి జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏర్పడి దాదాపు సంవత్సరం కాలం పూర్తి అవుతున్న సందర్భంలో ఈ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేశారు ఎప్పుడు చేస్తారో సంబంధిత ఉమ్మడి జిల్లా మంత్రి రాష్ట్ర



ఎక్సైజ్ శాఖ మంత్రి తో పాటు ఎమ్మెల్యేలు సమాధానం చెప్పే రోజులు దసరా పండుగ తర్వాత దాపురించక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు, దసరా పండుగ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంపై



దండయాత్రకు టిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అనే పద్ధతిలో ఉద్యమాలు రాష్ట్రంలో తీవ్ర రూపం దాల్చడం ఖాయం, పదవుల విషయంలోనే కాదు కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలు గుర్తించకుండా అగ్రవర్ణాలకు చెందిన రేట్లు, దొరలు బీసీలను తమ కబంధ హస్తాలలో పెట్టుకోవడానికి ఏమి తెలవని అమాయకులకు పదవులు ఇచ్చి మళ్లీ అధికారంలోనికి రావడానికి కుట్ర చేసినప్పటికీ రాబోయే ఐదు సంవత్సరాల లోపల ఈ కొల్లాపూర్ నియోజక వర్గంలో రాజకీయ భూస్థాపితం చేయక తప్పదని ఇప్పటికే బీసీలు కంకణం కట్టుకుంటున్నట్లు తెలిసింది, రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా తమ బాధ్యతలను తమ కర్తవ్యాన్ని నిర్వహించకుండా శాఖలను విస్మరించి ఇతర శాఖల పైన రైతుబంధు రైతు భరోసా ఉంటే అంశాల పైన ప్రతి ఒక్క మంత్రి ఒక్కొక్కరు ఒక విధంగా మాట్లాడడం ఈ మంత్రివర్గంలో మంత్రిత్వ శాఖ ఉందా లేదా ఉంటే తమ శాఖను తమ పరిధిని ఎక్సైజ్ శాఖలో జరుగుతున్నటువంటి మోసాలు అవినీతి అక్రమాలు సంబంధిత మంత్రి ఎందుకు పట్టించుకోలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, విద్యాశాఖ ,రెవెన్యూ శాఖ వ్యవసాయ శాఖ, వివిధ శాఖల మంత్రులు తమ తమ పరిధి వదిలిపెట్టి ఇతర శాఖల పైన ఇతర వివరాల పైన జోక్యం చేసుకొని పూటకు ఒక మాట మాట్లాడి ప్రజలను మోసం చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు ఏ విధంగా ఉంటుందో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏం జరిగిందో అదే జరుగుతుంది అనే విషయాన్ని ప్రజలు బహిరంగంగా అంటున్నారు, అందుకే ఇలాంటి దుర్మార్గాన్ని తరిమి కొట్టడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమకారుడు జాతీయ అధ్యక్షులు ఆర్ ,కృష్ణయ్య తోపాటు సీనియర్ జర్నలిస్టు తీన్మార్ మల్లన్న ఆలియాస్ నవీన్ కుమార్ ఉద్యమాన్ని బలంగా తెలంగాణలో తీసుకురావడానికి కంకణం కట్టుకున్నారు, ఏ సమయంలో ఏం జరుగుతుందో ఈ తెలంగాణలో తెలవని పరిస్థితి నెలకొన్నది, 2028 కంటే ముందే ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కుప్పకూలిపోయే ప్రమాదం నెలకొన్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు, కొల్లాపూర్ రాజకీయాలు వనపర్తి రాజకీయాలు రాష్ట్ర రాజకీయాలలో కీలక పాత్ర కీలక పాత్ర పోషిస్తున్నాయని రెండు నియోజకవర్గాలను బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు రాజకీయ నాయకులు అంటున్నారు, ఏమి జరుగుతుందో వేచి చూడాలి, కాంగ్రెస్ పార్టీ అంటేనే కుమ్ములాట కొట్లాట అనే విషయం ప్రజలు ఇప్పటికి చర్చించుకుంటున్నారు, కానీ నియంతగా వ్యవహరించి ఇతర జిల్లాల్లో జోక్యం చేసుకొని ఆ జిల్లాలోని ఎమ్మెల్యే కు తెలవకుండా పదవుల విషయంలో జోక్యం చేసుకుంటే ఇది కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికైనా ప్రమాదం అని వనపర్తి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంతమంది తమ బాధను వెల్లడిస్తున్నారు, మొత్తమ్మీద రోజులు దగ్గర పడ్డట్లు రాష్ట్ర ప్రజలు కూడా సంవత్సరం కాలం పూర్తికాకముందే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గడ్డికాలం తప్పదని తెలుస్తుంది,

# 2030 నాటికి తెలంగాణ లక్ష్యం 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ

### జపాన్ లో రోహ్మ్ కంపెనీ సెమీకండక్టర్ల విభాగాన్ని పరిశీలించిన. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు

భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి**(గౌతమ్ న్యూస్):** సింగరేణి భవన్ : తెలంగాణ రాష్ట్రంలో 2030 నాటికి 20వేల మెగావాట్ల గ్రీన్ఎనర్జీని ఉత్పత్తి చేయాలన్న లక్ష్యంగా పెట్టుకొని ముందుకు పోతున్నామని, ఈ నేపథ్యంలో సెమీకండక్టర్ల పరిశ్రమలకు ఇక్కడ మంచి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. జపాన్ పర్యటనలో భాగంగా ఆయన గురువారం క్యోటో నగరానికి సమీపంలో ఉన్న ప్రముఖ సెమీకండక్టర్ల పరిశ్రమ రోహ్మ్ ను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడారు. ఆయనకు రోహ్మ్ కంపెనీ ప్రెసిడెంట్ ఇనో, కంపెనీ ఉన్నతాధికారులు తకహసి, అండో, కాత్సునో, తనాక తకాషీ తదితరులు స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భిన్న రంగాల్లో సెమీకండక్టర్ల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అంతకుముందు రోహ్మ్ సంస్థ ఉన్నతాధికారులు వర్చువల్ రియాలిటీ ద్వారా ప్రపంచంలో వివిధ దేశాల్లో తమకు గల సెమీకండక్టర్ల పరిశ్రమలను, అక్కడి ఉత్పత్తి ప్రక్రియలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు వివరించారు. భారతదేశంలో ఇప్పటికే మూడు చోట్ల తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటుకు కల్పిస్తున్న సౌకర్యాలు వ్యాపార అభివృద్ధికి అనుకూలంగా ఉన్నందున ఇక్కడ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సాయంత్రం క్యోటో నగరానికి సమీపంలో ఉన్న పానాసోనిక్ కంపెనీ కార్యాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి ఆ కంపెనీ ప్రెసిడెంట్ నబి నకానీషితో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల గురించి వివరిస్తూ తాము ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాలకు సంబంధించిన బ్యాటరీలు సరఫరా చేస్తున్నామని భారతదేశంలో కూడా ఒక ప్లాంట్ కు యూజర్లుగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఈవి వాహనాల సంఖ్య పెరుగుతుందని ఆర్టీసీ బస్సులు కూడా పూర్తి ఈవి వాహనాలుగా చేయాలని సంకల్పించాము కనుక పానాసోనిక్ వారు



తెలంగాణలో ప్లాంట్ ఏర్పాటు చేయవచ్చని ప్రభుత్వం ద్వారా పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లు తెలిపారు.

### భట్టికి బౌద్ధ గురువు ఆశీర్వచనాలు

క్యోటో నగరానికి సమీపంలో ఉన్న టోజీ బౌద్ధ ఆలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర ఉన్నతాధికారులు గురువారం ఉదయం సందర్శించారు వారికి బౌద్ధ గురువు ఆశీర్వచనాలు పలికారు. తెలంగాణలో అనేక బౌద్ధ క్షేత్రాలు ఉన్నాయని వీటిని సందర్శించడానికి రావాలని బౌద్ధ గురువును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోరారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుతో పాటు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్, ఈ కార్యక్రమంలో జపాన్ లోనిభారత రాయబార కార్యాలయానికి చెందిన అధికారులు చంద్రు, భన్సల్ కమలేష్ కూడా పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటేనే అవినీతి, కులతత్వం, మతతత్వం..



న్యూఢిల్లీ: హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు ప్రధాని నరేంద్ర మోడీ. హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది గంటల ముందు కాంగ్రెస్ పార్టీ, హుడా కుటుంబంపై మోడీ విమర్శలు గుప్పించారు. హర్యానా ప్రజలను కాంగ్రెస్ కుటుంబ పార్టీ, హుడా కుటుంబం అవమానించాయని మండిపడ్డారు. అవినీతి, కులతత్వం, మతత్వం, బంధుప్రీతికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ప్రధాని మోడీ ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు. గత కొన్ని రోజులుగా తాను హర్యానాలో పర్యటిస్తున్నానని, ప్రజలు మూడోసారి బీజేపీకి అవకాశం ఇచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ విభజన రాజకీయాలను అంగీకరించబోమని మోడీ వ్యాఖ్యానించారు. 2014 నుంచి రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. హర్యానా ప్రజల్ని సుసంపన్నం చేయడానికి కృషి చేసిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమంపై దృష్టి సారించిందని మోడీ చెప్పారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. తండ్రీకొడుకుల రాజకీయ ప్రాథమిక లక్ష్యం స్వార్థం మాత్రమేనని అన్నారు.

## రుణమాఫీపై వివరాలు వెల్లడించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



**హైదరాబాద్, :** రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు ఎప్పటికప్పుడు చెప్పినప్పటికి బీజేపీ పెద్దలు, రాష్ట్ర నాయకులు రైతులను గందరగోళ పరిచి వాళ్ల రాజకీయ పబ్బం గడుపుకునేందుకు దీక్షల పేరిట కొత్త డ్రామాకు తెరతీశారు. వారికి అర్థమయ్యే విధంగా మరొక్కసారి వివరాలన్ని తెలియజేస్తున్నామన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రాష్ట్రంలో మొత్తం రైతుల సంఖ్య 65.56 లక్షలు అని, వీరిలో తెలంగాణ రాష్ట్రంలో భూములు ఉండి, తెలంగాణలో ఉన్న బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్న రైతుల సంఖ్య 42 లక్షలు అని ఆయన తెలిపారు. 2018 రుణమాఫీ పథకంలో గత ప్రభుత్వానికి అందిన ఖాతాలు 40 లక్షలు మాత్రమే అని ఆయన వ్యాఖ్యానించారు. 2018 రుణమాఫీ పథకం కనీసం 20 లక్షల మందికి కూడా రుణమాఫీ కాలేదు. అదికూడా ఆఖరి సంవత్సరం చేసిన విషయాన్ని మీకు గుర్తుండే ఉంటుందన్నారు. అంతేకాకుండా..'అలాకాక మా ప్రభుత్వం గుర్తించిన 42 లక్షల మందికి మొదటి పంటకాలంలోనే రుణమాఫీ 2024 అమలు చేయడానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. వీరందరికి 2 లక్షల వరకు రుణమాఫీ చేయడానికి కావాల్సిన మొత్తం అంచనా 31 వేల కోట్లు. వీరిలో 2 లక్షలలోపు రుణాలు తీసుకొని కుటుంబ నిర్ధారణ చేసిన ఖాతాల సంఖ్య 22,37,848. రుణమాఫీ చేసిన మొత్తం 17933.19 వేల కోట్లు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి పంటకాలంలోనే 2 లక్షలలోపు రుణాలను రుణమాఫీ చేశాము. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మిగతా 20 లక్షల మందికి 2 లక్షల వరకు రుణమాఫీ చేసే బాధ్యత మా ప్రభుత్వానిదే. ఆర్థిక వెసులుబాటు చూసుకుంటు ఇది పూర్తి చేస్తాము. పైన సంబంధించిన లెక్కలలో మీకేమైన అనుమానాలు ఉన్నట్లయితే బ్యాంకువారిగా మీరు కూడా పర్యటించి వివరాలు తీసుకోవచ్చు. ఇంత పారదర్శకంగా లెక్కలు ఉన్నప్పటికి, రుణమాఫీ 2024 పథకం పూర్తి అయినట్లు, మేము ప్రకటించినట్లు మళ్ళీమళ్ళీ అవే అబద్దాలు చెప్పి మీ స్థాయిని దిగజార్చుకోవద్దు. తుమ్మలకి మంత్రిపదవులు కొత్తకాదు. మంత్రిపదవి కోసమో, ఇతర పదవులకు ఆశపడో మాట్లాడే నైజం తుమ్మలది కాదు. గత నెలలో కురిసిన భారీ వర్షాలవలన రైతువారి జరిగిన నష్టం మీకు తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం విపత్తు నివారణ కింద 10 వేల కోట్ల సహాయం అర్థిస్తే కేవలం 400 కోట్లు మాత్రమే విధిల్చిన కేంద్ర ప్రభుత్వం, అక్కడ అధికారంలో ఉన్న బిజెపి పెద్దలను మీరేమన్నా ప్రశ్నించారా? మీరు తెలంగాణలో మీ పరపతిని పెంచుకోవాలనుకుంటే, తెలంగాణకి వచ్చే నిధుల కోసమో, తెలంగాణ రైతుల ప్రయోజనాల కోసమో రాష్ట్ర ప్రభుతంతరపున మీరు కూడా కేంద్ర ప్రభుత్వంపై పోరాడండి. కేంద్ర ప్రభుత్వం వరికి ప్రకటించిన మద్ధతు ధర కంటే కూడా రూ.500 బోనస్ అధికంగా సన్న రకాలకు ప్రకటించి ఈ పంటకాలం నుంచే కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ద్వారా సరఫరా అయ్యే దొడ్డు రకం రేషన్ బియ్యం ఎలా దుర్వినియోగం అవుతుందో మీకు తెలియంది కాదు. ఈ దుర్వినియోగాన్ని అరికట్టడానికి, మా ప్రభుత్వం మీద 2000 కోట్లు అదనపు భారం పడిన కూడా సన్న బియ్యం సేకరించి రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల ద్వారా తెల్ల రేషన్ కార్డు దారులకు , అన్ని వసతి గృహాల విద్యార్థులకు సరఫరా చేయడానికి ప్రణాళిక చేశాము. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పిఎం కిసాన్ లబ్ధిదారుల సంఖ్య పథకం ఆరంభించినపుడు 37 లక్షలుగా ఉన్నది. అది గత వాయిదాలో 30 లక్షలకు కుదించడం జరిగింది. ఈ లెక్క గురించి కూడా సమాధానం చెప్తే తెలంగాణ రైతాంగం హర్షిస్తుంది. ఇప్పటికైనా బిజెపి రాష్ట్ర నాయకులు నా గురించి చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాల్సిందిగా సూచిస్తున్నాను.' అని మంత్రి తుమ్మల అన్నారు.

## వ్యవసాయ పథకాల కుదింపు : కేంద్ర కేబినెట్ ఆమోదం



న్యూఢిల్లీ : కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ కింద అమలులో ఉన్న పథకాలన్నిటినీ ఇక నుంచి రెండు పథకాల కింద కుదించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ రంగాలకు సంబంధించిన కేంద్ర ప్రాయోజిత పథకాలను (సిఎస్ఎస్) అన్నిటినీ రెండు పథకాలుగా మార్చాలంటూ సదరు మంత్రిత్వశాఖ చేసిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (పిఎం-ఆర్‌కెవివై), కృషోన్నతి యోజన (కెవై) కిందకు ఈ పథకాలను చేర్చనున్నారు. దీంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

### బెంగాలీ సహా ఐదు భాషలకు ప్రాచీన హెూదా

దేశంలో బెంగాలీ, మరాఠీ, అస్సామీ సహా ఐదు భాషలకు ప్రాచీన హెూదా కల్పించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. ఇప్పటికే తెలుగు సహా ఆరు భాషలకు ప్రాచీన హెూదా ఉంది. వీటి సరసన ఇప్పుడు మరో ఐదు భాషలు చేరనున్నాయి. బెంగాలీ, అస్సామీ, మరాఠీ, పాళి, ప్రాకతం భాషలకు ప్రాచీన హెూదా కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

### రైల్వే ఉద్యోగులకు ఉత్పాదక బోనస్

పండగల నేపథ్యంలో రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా 11.72 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు 78 రోజుల ఉత్పాదక అనుసంధానిత బోనస్‌గా రూ.2028.57 కోట్లు చెల్లించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశీయ నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు వంట నూనెలు (ఎడిబుల్ ఆయిల్స్), నూనె గింజల జాతీయ మిషన్‌కు కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024-25 నుండి 2030-31 వరకు ఏడేళ్ల వ్యవధిలో ఈ మిషన్ కోసం రూ.10,103 కోట్ల ఖర్చు చేయనున్నట్లు మంత్రివర్గం పేర్కొంది. చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్టు రెండో దశకు ఆమోద కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ట్రాఫిక్‌ను సులభతరం చేయడంతో పాటు ఆర్థిక వృద్ధిని మెరుగుపరచడంలో సహాయపడుతుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఫేజ్-2లో భాగంగా రూ.63,246 కోట్లతో 119కి.మీల మేర ఈ భారీ ప్రాజెక్టు చేపట్టేందుకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు కింద మూడు కారిడార్లుగా మొత్తం 120 స్టేషన్లు నిర్మించనున్నారు. అంతర్జాతీయ ఇంధన సుస్థిరత మండలి (ఇంటర్నేషనల్ ఎనర్జీ ఎఫిషియెన్సీ హబ్)లో భారత్ చేరేందుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సామర్థ్యాన్ని ప్రోత్సహించడానికి అంకితమైన వేదికగా ఈ హబ్‌కు పేరుందని మంత్రి అశ్వనీ కుమార్ వైష్ణవ్ తెలిపారు.

## మోటార్ సైకిళ్ళ దొంగను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసులు..

### 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం, వాటి విలువ రూ.4,30,000/- వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు..

మహబూబాబాద్(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకు ఎస్ఐ బి విజయ్ కుమార్ వారి సిబ్బందితో మహబూబాబాద్, సలార్ తండ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా, ఒకవ్యక్తి మోటార్ సైకిల్ పై కురవి నుండి





వస్తూ, పోలీస్ వారిని చూసి బండిని రోడ్ పక్కకు పడివేసి, పారిపోయే ప్రయత్నం చేసాడు. అతన్ని గమనించిన పోలీసులు వెంటపడి పట్టుకొని విచారించగా తన పేరు ధరావత్ భావ్ సింగ్ అని, తన నివాసం కురవి మండలంలోని నారాయణపురం శివారు ధరావత్ తండ అని తెలిపాడు. తను గత కొద్ది నెలల నుండి లిమహబూబాబాద్ లోని ప్రభుత్వహాస్పిటల్ లో, నెహ్రూసెంటర్ లో, కురవి లోని శ్రీవీరభద్రస్వామివారి గుడి వద్ద మరియు చుట్టుపక్కల తాళం వేసిన 10 మోటార్ సైకిల్ లను దొంగిలించి, వాటిలో 6 మోటార్ సైకిల్ లను తక్కువ ధరకు అమ్ముకున్నాని తెలిపాడు. ఇంకా తన వద్ద 4 మోటార్ సైకిల్ లు ఉన్నాయని విచారణలో వివరించాడు. అతన్ని అదుపులోకి తీసుకోవడంతోపాటు ఇట్టి నిందుతుని నుండి మోటార్ సైకిల్ లను కొన్న 6 గురు వ్యక్తులను కూడా అరెస్ట్ చేయడం జరిగింది. సదరు నిందుతున్ని భార్య గత కొన్ని నెలల క్రితం వదిలిపెట్టి పోయినందున, ఏ..పని చేయకుండా, దొంగతనాలకు అలువాటుపడి బైక్ లను దొంగతనం చేసి, వాటిని అమ్మి వచ్చే డబ్బులతో త్రాగి జల్సాలు చేస్తున్నాడు. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సీఐ, ఎస్ఐ, వారి సిబ్బందిని రివార్డ్ లతో అభినందించారు.

## పాల్వంచ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్న

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): పాల్వంచ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని ,కేటీపీఎస్ కాంప్లెక్స్ లో నూతనంగా 800 మెగావాట్ల నూతన స్టేజ్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.అతి త్వరలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క గారి పర్యటన ఉంటుందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో ఎయిర్ పోర్ట్ నెలకొల్పటానికి వేగవంతంగా ప్రయత్నాలు సాగుతున్నవి తెలిపారు. అదేవిధంగా విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయించడానికి అనువైన స్థలం చూసి ప్రతి ఒక్కరికి కేటాయిస్తామన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గ రూపురేఖలను మారుస్తామని,కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు బైపాస్ రోడ్ల నిర్మాణం జరగబోతుంది. ఇప్పటికే పరిపాలన అనుమతులు వచ్చాయన్నారు.ఐటీ హబ్, ఇండస్ట్రియల్ ఏరియా ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందని. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తాం అని కూనంనేని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని తోటి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల




కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు డి సుధాకర్, నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, శరగారపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, చెరుకూరి శేఖర్, వై వెంకట్రామయ్య, వైఎస్ గిరి, ఎస్ ఏ రహిమాన్, ఎస్కే కరీం, ఎస్.కె.లాల్ పాషా, ఆదినారాయణ, జకరయ్య, ఆవుల సతీష్, చెన్నయ్య, చిల్లా కృష్ణ, బొమ్మెన సత్యనారాయణ, మద్దుల వీర మోహన్ రావు, వేములపల్లి శేఖర్, భూక్య విజయ్, బానోత్ రంజిత్, మాలోత్ హరి పల్లపు ఆదినారాయణ, నాగమల్ల సత్యనారాయణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవదానం పై అవగాహన కార్యక్రమం

వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో " జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం , గాంధీ జయంతి పురస్కరించుకుని " రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి , హనుమకొండ లో బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) మరియు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ ఆహ్వానం మేరకు జీవన్ దాన్ అవయవ దాన కేంద్రం హైదరాబాద్ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి సహకారంతో 75 మందికి జీవన్ దాన్ బృందం అవయవదానం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 25 మంది స్వచ్ఛందంగా అవయవ దానం చేయడానికి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవన్ దాన్ అవయవ దాన కేంద్రం హైదరాబాద్ బృందం యం. మహిపాల్ ( పి.ఆర్. ఓ ) , శివ ( పి.ఆర్. ఓ ) , బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , ఫర్ ద పీపుల్ వరంగల్ అధ్యక్షులు వినయ్ , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , గుల్లెపెల్లి శివ కుమార్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వీ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి , యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , అయాన్ అహ్మద్ పాషా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల



కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ , రాజీ రెడ్డి , క్రాంతి , చంటి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఎక్స్ గ్రేషియా ప్రభుత్వం వెంటనే చెల్లించాలి



### మోకుదెబ్బ నాయకులు రమేష్ గౌడ్ డిమాండ్

దుగ్గొండి (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం బీసీ కాలనీ కి చెందిన ఎరుకొండ రాజమల్లు గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాలతో పాటు చేయి విరగడం జరిగింది. విషయం తెలిసిన మోకుదెబ్బ రమేష్ గౌడ్ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న రాజమల్లు గౌడ్ ను గురు వారం పరామర్శించడం జరిగింది. ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామం లో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గీత కార్మికులకు 7 కోట్ల రూపాయలు పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించలేదన్నారు. అట్టి బకాయి మొత్తం చెల్లించడం జరుగుతుందని, దీని బాధ్యత బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. తాటి చెట్లు ఎక్కి కాళ్ళు, చేతులు విరిగిన వారు 2677 మంది, శాశ్వతంగా వికలాంగులు ఐన వారు 1974 మంది, చనిపోయిన వారు 775 మంది ఉన్నారని ఆయన వివరించారు. నాటి నుండి నేటి వరకు చనిపోయిన వారికీ ఒక కోటి 35 లక్షల యాబై వేలు, ప్రమాద బారిన పడిన వారికీ 94 లక్షల 95 వేలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంద న్నారు. ప్రభుత్వం ప్రకిటించిన విదంగా గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా నిధులు వెంటనే విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు. గాయపడిన రాజమల్లు గౌడ్ ప్రభుత్వం వెంటనే రాజమల్లు గౌడ్ హాస్పిటల్ ఖర్చులు 15 వేల రూపాయలు మంజూరు చేసి ఆదుకోవాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు కక్కెర్ల సాంబయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు పొగాకు కృష్ణమూర్తి గౌడ్, నర్సంపేట మండలం మోకుదెబ్బ కార్యదర్శి దుపటి కుమార్ గౌడ్, మోకుదెబ్బ యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ కర్ణాకర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పొగాకు వెంకటేష్ గౌడ్, బొమ్మగాని సదానందం గౌడ్, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, పొగాకు మొగిలి గౌడ్, పొగాకు సమ్మాలు గౌడ్, పొగాకు శ్రీనివాస్ గౌడ్, పొగాకు సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఓటమికి కెటిఆర్ కారణం

## కెసిఆర్ ను కెటిఆర్ ఏదో చేశారుఅందుకే గులాబీ బాస్ కనిపించడం లేదు

## దీనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తాం

## మీడియా సమావేశంలో మంత్రి కొండా సురేఖ వెల్లడి..




హైదరాబాద్ - బీఆర్ఎస్ నేతలు, మంత్రి కొండా సురేఖల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇప్పటికే కేటీఆర్‌పై సంచలన ఆరోపణలు చేసిన కొండా సురేఖ తాజాగా మరిన్ని కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ ఓడిపోవడానికి కేటీఆర్ ప్రధాన కారణమని కీలక వ్యాఖ్యలు చేశారు. గజ్వేల్ లో నేడు ఆమె మీడియాతో మాట్లాడుతూ, ..'సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని నాపై కేటీఆర్ పిచ్చి రాతలు రాయిస్తున్నారు. తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడానికి ప్రధాన కారణం కేటీఆర్. పదవీ కాంక్షతో కేసీఆర్‌ని కేటీఆర్ ఏదో చేశారన్న ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బడ్జెట్ సమావేశాల రోజు కేసీఆర్ కనిపించారు. అప్పటి నుంచి మళ్లీ కేసీఆర్ కనిపించలేదు. ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ఏం చేస్తున్నారో తెలియదు. గజ్వేల్‌లో కేసీఆర్ కనిపించడంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం. గజ్వేల్‌లో పోటీ చేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని ఓటర్లు చెప్పుకుంటున్నారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్‌కు మతిభ్రమించింది. ఏదేదో మాట్లాడుతున్నాడు. హైడ్రా, మూసీ అంటూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నాడు. మూసీ ప్రక్షాళనకు తెరలేపింది బీఆర్ఎస్ పార్టీనే. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరిస్తున్నాను. ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ ప్రజల్లో? ప్రలోభాలకు తెరలేపితే ఉపేక్షించేది లేదు. రేవంత్ నాయకత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుంది. అలాగే, పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం జరిగింది. కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని.. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ నేతలు పనిచేశారు' అంటూ సంచలన ఆరోపణలు చేశారు.

# నీకు దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా మూసీ దగ్గరకురా..

## - రేవంత్ కి ఈటెల సవాల్!



హైదరాబాద్ - తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సంచలన సవాల్ విసిరారు బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్. గురువారం మల్కాజ్గిరి లో, వినాయక నగర్ డివిజన్ లో హైడ్రా బాధితులతో ఈటెల రాజేందర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల బతుకుల్లో రేవంత్ సర్కారు మట్టి కొడుతుందని మండిపడ్డారు. "రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే మీరు నేను ఇద్దరం విత్‌ఔట్ సెక్యూరిటీ మూసి పరివాహక ప్రాంతంలో కూలగొట్టబోతున్న ఇళ్ల దగ్గరికి వెళ్దాం. డేట్ మీరే డిసైడ్ చేయండి. చైతన్యపురి లాంటి కాలనీలకు పోదామా..? అక్కడి ప్రజలు శభాష్ రేవంత్ రెడ్డి అంటే నేను రాజకీయాలనుంచి తప్పుకుంటాను. బహిరంగంగా క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాస్తాను" అంటూ సంచలన సవాల్ చేశారు ఈటెల. ఓవైపు పేదల ఇళ్లను కూల్చం, నిశ్చింతగా ఉండండి అని రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెబుతూ.. మరోవైపు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ల పేరుతో మార్కింగ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. శని, ఆదివారాలు వస్తే ఎక్కడ బుల్డోజర్లు వస్తాయోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ బ్రతకడానికి కారణం రేవంత్ రెడ్డి నువ్వు కాదా..? అని ప్రశ్నించారు. ప్రజల కళ్లల్లో నీళ్లు చూసి సంతోషపడేవాడు మనిషి కాదు, శాడిస్ట్ అవుతారని దుయ్యబట్టారు.

# ఇరాన్ హిట్ లిస్ట్‌లో నెతన్యాహు..?



ఇంటర్నెట్‌డెస్క్: పశ్చిమాసియాలో మొదలైన తీవ్ర ఘర్షణలు ఏస్థాయికి చేరతాయోనని ప్రపంచమంతా తీవ్ర ఆందోళన చెందుతోంది. ఇరాన్ కీలక నేతలనూ అంతమొందించాలన్న అంశంపై ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని, ఆ జాబితాలో సుప్రీం నేత అయాతుల్లా ఖమేనీతో పాటు రివల్యూషనరీ దళంలోని కీలక కమాండర్ల పేర్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇప్పుడు అదేవిధంగా ఇరాన్ హిట్ లిస్ట్ అంటూ కొన్ని పేర్లు వైరల్ అవుతున్నాయి. వారిలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేరు ఉన్నట్లు ఆ పోస్టును బట్టి తెలుస్తోంది. అలాగే ఆ దేశ రక్షణ మంత్రి యోవ్ గాలంట్, ఆర్మీ, నావీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన కమాండర్లు ఆ జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఈ పోస్టర్ విషయంలో ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేనప్పటికీ.. నెతన్యాహు కాకపోయినా, ఇతర ఇజ్రాయెల్ సీనియర్ నేతలు టార్గెట్ కావొచ్చని తెలుస్తోంది. చీఫ్ జనరల్ స్టాఫ్ హెర్జి హలేవి, ఆయన డిప్యూటీ అమీర్ బరమ్ ఆ జాబితాలో ఉన్నారు. ఇంకా ఉత్తర, దక్షిణ, సెంట్రల్ కమాండ్ మేజర్ జనరల్స్ , మిలిటరీ ఇంటిలిజెన్స్ చీఫ్ ఆహరాన్ హలివా వంటివారి పేర్లు ఉన్నాయి. ఇదిలా ఉంటే.. హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా హతమవడం, తన దేశంలోనే హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియాను మట్టుపెట్టడం వంటి పరిణామాల నేపథ్యంలో మంగళవారం రాత్రి ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. దీంతో రగిలిపోతున్న నెతన్యాహు సేనలు ఎలా ప్రతిస్పందిస్తాయన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఇరాన్‌పై భారీ దాడికి ఇజ్రాయెల్ సమాయత్తమవుతున్న సంకేతాలు స్పష్టంగా వెలువడుతున్నాయి. ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసిన ఇజ్రాయెల్ ప్రధాని బుధవారం జెరూసలెంలోని ఓ బంకర్‌లో భద్రతా క్యాబినెట్‌తో సమావేశమయ్యారు. ఇరాన్ అణుస్థావరాలపై దాడి సహా ఆ దేశ ఆర్థిక మూలాలైన చమురు, సహజవాయువు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకోవాలన్న వ్యూహరచన జరిగినట్లు సమాచారం. "ఇరాన్ కీలక స్థావరాలతో పాటు.. ఖమేనీ లాంటి ముఖ్య నాయకులను ఏరివేయడమే ప్రధానంగా మా దాడులు ఉంటాయి" అని ఇజ్రాయెల్ సైన్యానికి (ఐడీఎఫ్) చెందిన ఓ అధికారి పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇరాన్ హిట్ లిస్ట్ వైరల్ అవుతోంది.

# జనవరి నుంచి అమల్లోకి పీ4 విధానం: సీఎం చంద్రబాబు



అమరావతి: నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు అన్నారు. 15శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవలరంగంలో వృద్ధిపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత పదేళ్లలో పరిస్థితులను వివరించారు. గత ప్రభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగమనంలోకి వెళ్లాయని దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సీఎం అన్నారు. ప్రతి శాఖలో కొత్త పాలసీలు తీసుకొస్తున్నామని, వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సీఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సీఎం ఆదేశించారు. వ్యవసాయ రంగంలో సమగ్ర యంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని, ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా.. నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని గుర్తు చేశారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సీఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఏపీ జీఎస్‌డీపీలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని, ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని వివరించారు. 2014-15 మధ్య ఏపీ ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031కి పెరిగిందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో ..ఏపీ తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని అధికారులకు సూచించారు. జనవరి నుంచి పీ4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందిని పైకి తెసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు..సంపన్నులు, సంస్థలు సీఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్ లా దోహదపడాలన్నారు

# యుద్ధకాంక్ష తీరని ఇజ్రాయెల్



పశ్చిమాసియా అగ్నిగుండంలా మారటానికి ఆయన అనుసరిస్తున్న విధానాలే కారణమని ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గత ఏడాది కాలంలో ఇజ్రాయెల్ 41 వేల మందిని అంతం చేసింది. అయినా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు యుద్ధ కాంక్ష తీరలేదు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనేందుకు న్యూయార్క్ వచ్చిన నెతన్యాహు అక్కడ నుంచే నస్రల్లా హత్యకు తమ దళాలకు ఆదేశాలు ఇవ్వడం ఆయన పొగరుబోతు తనానికి నిదర్శనం.

### హింసను ఆపాలని చెబుతున్నా..

ఈ దారుణ హింసకు ఇకనైనా స్వస్తి పలకాలంటూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ చెబుతున్నా నెతన్యాహూ అసలు ఖాతరు చేయడం లేదు. ఇజ్రాయెల్ దుందుడుకు ధోరణి ప్రపంచ దేశాలను ఆశ్చర్యపరుస్తోంది. హమాస్- ఇజ్రాయెల్ మధ్య పోరులో వెనక నుంచి ఆర్థిక సహాయం, దారుణమైన ఆయుధాలు సమకూర్చి ఇజ్రాయెల్‌ను ముందుకు తోసిందే అమెరికా. ఇప్పుడు తాజాగా బీరుట్‌పై దాడులను అమెరికా సమర్థిస్తుంది. ఒకవైపు ఇజ్రాయెల్ హెజ్బొల్లా దళాలపై వైమానిక దళంతో బాంబులు కురిపిస్తుంటే, మరోవైపు సిరియాలో ఉన్న అమెరికా దళాలు వైమానిక దాడులు నిర్వహించి 37 మంది ఉగ్రవాదులను హతమార్చాయి.

### చావుదెబ్బ కొట్టిన ఇరాన్

నస్రల్లా హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇప్పటికే ప్రకటించిన ఇరాన్ అన్నంత పనీ చేసింది. మంగళవారం రాత్రి ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల వర్షం కురిపించింది. గత రాత్రి వందలకొద్దీ బాలిస్టిక్ క్షిపణులను ఇరాన్ శత్రు దేశంపై ప్రయోగించింది. వీటిలో ఒకటి ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌లోని మొస్సాద్ ప్రధాన కార్యాలయం సమీపంలో పడి ప్రాంతంలో భారీ గుంత ఏర్పడింది. హిజ్బొల్లాలోని కీలక ప్రాంతాల్లో ఐడీఎఫ్ దళాలు భీకర దాడులు చేసిన తర్వాత.. ఆ దేశంపై ఇరాన్ ప్రత్యక్ష దాడికి దిగింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. ఇరాన్ దాడితో అలర్ట్ అయిన ఇజ్రాయెల్.. దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా తొలిసారిగా సైరన్ల మోత మోగింది. ఇరాన్ నేరుగా యుద్ధంలోకి దిగితే ప్రపంచ దేశాలకు చమురు సరఫరా ఆగిపోతుంది. ఇప్పటికే పశ్చిమాసియాలో పరిస్థితులు బాగా దిగజారాయి. దాని ప్రభావం చమురు మార్కెట్లపై పడింది. హమాస్, హెజ్బొల్లా, హూతీలపై ఏకపక్షంగా దాడులు చేస్తున్న ఇజ్రాయెల్‌ను కట్టడి చేసేందుకు చమురు సరఫరాకు కీలకమైన హర్మూజ్ జల సంధిని మూసివేయాలని ఇరాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అదే గనుక జరిగితే చమురు ధరలు ఆకాశాన్నంటడం ఖాయం. ఈ నేపథ్యంలో లెబనాన్‌ను మరో గాజాలా మార్చకముందే. నెతన్యాహు నియంతను అదుపు చేసేందుకు ప్రపంచ దేశాల నేతలంతా ఉమ్మడిగా కృషి చేయాలి. లేకుంటే మూడో ప్రపంచ యుద్ధం తప్పదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలక తప్పదు.

# పర్యావరణ విధ్వంసక అభివృద్ధి అవసరమా..?

తెలంగాణలో ఇవాళ ప్రధాన రాజకీయ చర్చాంశం మూసీ సుందరీకరణ, చెరువుల పరిరక్షణ. ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర చర్చగా మారింది. నాలాలపై కట్టడాలు, చెరువుల బఫర్ జోన్లలో, మూసీ గర్భంలో నిర్మించిన కట్టడాల కూల్చి వేత పైనే ప్రధానంగా చర్చ జరుగుతుంది. నిజానికి అవి అక్రమ కట్టడాలే కావచ్చు. అయితే వీటికి అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరు? ఆక్రమించి కట్టిన నిర్మాణాలలో రాజకీయ నాయకుల వాటా ఎంత? బడా పెద్దమనుషుల బాగోతం ఎంత? పేదలు నిర్మించుకున్న గృహాల వాటా ఎంత? ఇవి పరిశీలించాల్సిన కీలకాంశాలు. వీటికి అనుమతులిచ్చి దండుకున్న అధికారులు ఎవరు? వారినుండి రికవరీ చేస్తారా? ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజకీయాలు మంచిది కాదు. నష్టపోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపడం ప్రభుత్వ బాధ్యత. పర్యావరణం విషయంలోనూ ప్రతి ఒక్కరిని చైతన్య పరిచే విధంగా చర్యలు చేపట్టాలి.

### రాష్ట్రం మొత్తం ఇదే సమస్య!

దామగుండం రిజర్వు ఫారెస్ట్‌ను నేవీ రేడర్ స్టేషన్‌కు అప్పగించే ప్రయత్నం, చారిత్రాత్మక రాచకొండ గుట్టలు(అటవీ ప్రాంతం) భూములను ఫిలిం సిటీ, ఫార్మాసిటీలకు కేటాయిస్తున్నారు. దీని వలన ఆక్సిజన్ కొరత ఏర్పడడమే కాకుండా హైదరాబాద్ భవితవ్యం అంధకార బంధురం కానున్నది. ఫ్యాక్టరీల, వాహ నాల వ్యర్థాలు కాల్చడం కారణంగా వెలువడుతున్న కాలుష్యం మహానగరాన్ని ఉక్కిరి, బిక్కిరి చేస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం వ్యవసాయ యోగ్యమైన భూములను, ప్రభుత్వ భూములను, కుంటలను, చిట్టడవులను ఆక్రమిస్తున్నది. ఈ సమస్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదు. రాష్ట్రం మొత్తంగా వివిధ రూపాలలో పర్యావరణ సమస్యలు ఉన్నాయి. భూగర్భ జలాలను విపరీతంగా వినియోగించడం, చెరువుల దురాక్రమణ, వాగులు, వంకలను వ్యర్థ రవాణా దారులుగా మార్చడం, ఫార్మా కంపెనీల కాలుష్యాలను వీటిలోకి విడిచి పెట్టడం, జల వనరుల కాలుష్యానికి ప్రధాన కారణాలు.

### భారీ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల..

ఖనిజాల వెలికితీత కోసం అడవులను ధ్వంసం చేయడం, రోడ్ల విస్తరణ కోసం చెట్లను నరికి వేయడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వ్యవసాయ యోగ్య భూములను ప్లాట్లుగా మార్చడం, పరిశ్రమల కోసం వందల ఎకరాలను నిరుపయోగంగా మార్చడం, సినిమా స్టూడియోల పేరిట, సెజ్‌ల కోసం భూముల కేటాయింపు, ఫార్మాసిటీలు ఏర్పాటు, భూమిపై కాలు ష్యాన్ని పెంచుతున్నాయి. భారీ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల అడవి భూములు ముంచి



వేయబడుతున్నాయి. ఇలాంటి నిర్మాణాలను కట్టడి చేయాలి. ప్రస్తుత వాతావరణ మార్పుకు కర్బన ఉద్గారాల ప్రభావం 34% ఉన్నట్లు గుర్తించింది. గాలి, నీరు ప్రమాద కారకాలుగా మారుతున్నాయి. వివిధ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాలు కారణంగా భూప్రళయం ఏర్పడే అవకాశం లేకపోలేదు.

### అభివృద్ధి వెనుకే విధ్వంసం

బొగ్గు ఓపెన్ కాస్ట్ మైనింగ్ వలన మట్టి గుట్టలుగా ఏర్పడడం, వెలువడుతున్న గాలికాలుష్యం వలన శ్వాస సంబంధ సమస్యలు తలెత్తుతున్నాయి. కృష్ణాతీరం వెంట నెలకొల్పిన సిమెంట్ పరిశ్రమల నుండి వెలువడుతున్న దుమ్ము, దూళి వల్ల చుట్టూ ఉన్న భూములలో పంటలు పండడం లేదు. మితి మీరిన ప్లాస్టిక్ వ్యర్థాలు కాలుష్య కారకమే. గ్రానైట్ మాఫియా, ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా వల్ల పర్యావరణం ఘోరంగా దెబ్బతింటున్నది. రిజర్వ్ ఫారెస్ట్ స్థలం అన్య అవసరాలకు కేటాయిస్తే ప్రజలకు ఆక్సిజన్ కొరవడి ఊపిరి తిత్తులు నాశనం అవుతాయి. భారీ జలవనరుల ప్రాజెక్టల నిర్మాణం వలన అడవులు ధ్వంసం అవుతాయి. ఖనిజాలను వెలికి తీసేందుకు బహుళజాతి కంపెనీలు చేస్తున్న తవ్వకాల వలన అడవులు అంతమవుతాయి. దేశ మూలవాసుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారనున్నాయి. పర్యావరణ సమస్యతో పాటు నిర్వాసిత సమస్య కూడా పెద్దఎత్తున తలెత్తుతున్నది. అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఇలాంటి విధ్వంసక అభివృద్ధి పర్యావరణ ధ్వంసానికి హేతువు అవుతుంది.

### రాజకీయాలకు అతీతంగా కదలాలి..!

ప్రకృతి వనరుల ధ్వంసం కారణంగా మానవులే కాదు జంతువులు, పశు పక్ష్యాదుల మనుగడ ప్రశ్నార్థకం కానుంది. అరుదైన పక్షులు, జీవజాలం అంతరించిపోతుంది. వాతావరణ మార్పులపై పరిశోధనలు చేస్తున్న ఎస్ఆర్‌సీ (stock home resilience center) సంస్థ, 2022 నాటికే భూగోళం ప్రమాదకర స్థితికి చేరుకున్నట్లు గుర్తించింది. ఇది ఇలాగే కొనసాగితే ప్రకృతి ప్రకోపించి భూమండలం అంతర్థానమైనా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. భూమండలాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తన కర్తవ్యంగా స్వీకరించాలి. ప్రజా సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజకీయాలు మంచిది కాదు. నష్టపోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపడం ప్రభుత్వ బాధ్యత. ఈ విషయంలో ప్రతి ఒక్కరిని చైతన్యపరిచే విధంగా చర్యలు చేపట్టాలి. భవిష్యత్ తరాలకోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలు, పర్యావరణ శాస్త్రవేత్తలు ఉద్యమంగా కదిలితేనే పర్యావరణ పరిరక్షణ, మానవ మనుగడ, అభివృద్ధి సాధ్యమవుతాయి.

# ఈయన వెంట హిందువులు నడుస్తారా

తిరుమల హిందువులకు అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రానికి సంబంధించిన లడ్డూ మహా ప్రసాదంలో కల్తీ జరిగిందనే విషయం ప్రపంచవ్యాప్తంగా ఉండే హిందువులను తీవ్రమైన మనోవేదనకు గురిచేసింది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోని హిందూ సమాజం రెండు వర్గాలుగా విడిపోయింది. ఒక వర్గం కల్తీ జరిగిందనీ, అదేం జరగలేదంటూ తిరుమల పవిత్రతను దెబ్బతీయడానికి రాజకీయ కోణంలో చేపట్టిన ఒక కుట్ర అని మరొక వర్గం అంటుంది. ఈ రెండు వర్గాల వాదనలు ఎటు ఉన్నా-సామాన్య హిందు వులు ఈ విషయంలో వాస్తవం ఎంత? అవాస్తవం ఎంత? అనే సందిగ్ధంలో చిక్కుకున్నారనేది వాస్తవం. ఇదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ విషయంపై సంవేదన చెందడం, హిందూ ధర్మం పట్ల లౌకికవాద రాజకీయ నాయకులకు చులకన భావన ఉందని, శ్రీవారి మహాప్రసాదంలో కల్తీ జరగడం మహా అపచారమని, ఇందుకోసం 11 రోజులపాటు పరిహార దీక్షకు ఉపక్రమించడం, మంచి నిర్ణయమే. ఇక నుండి హిందూ ధర్మానికి రక్షణగా తాను ఉంటానని, హిందూ ధర్మ రక్షణ కోసం తన ప్రాణాన్నైనా ఫణంగా పెడతానని ఆయన ప్రకటించడం సాహసోపేతమైన చర్యే! స్వతంత్ర భారతదేశ చరిత్రలో లౌకికవాద పార్టీలకు చెందిన ఏ హిందూ రాజకీయ నాయకుడు ఇంత తెగింపుతో హిందూ ధర్మం కోసం తాను నిలబడతానని మాట్లాడిన దాఖలాలు లేవు. ఆయన సంవేదనను వాస్తవ దృష్టితో అర్థం చేసుకోకుండా, హిందూ వ్యతిరేకులు కొందరు సోషల్ మీడియా వేదికగా ఆయనపై విమర్శలు గుప్పించడం నిజమైన హిందువులకు కోపం తెప్పించే విషయమే!

### 90 శాతం మందికి ధర్మనిష్ట లేదు!

లౌకికవాద ముసుగులో హిందూ ధర్మానికి, హిందూ సంస్కృతికి తీవ్ర నష్టం జరుగుతుందనీ, తిరుమల హిందూ ధర్మ వ్యతిరేక కార్యక్రమాలకు కేంద్రమైందనీ, ఈ పుణ్యక్షేత్ర పవిత్రతకు భంగం వాటిల్లే కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, లడ్డూ ప్రసాదం తయారీలో నాణ్యత తగ్గిందని, అన్యమతస్తులను టీటీడీ నుండి తొలగించాలని హిందుత్వ సం స్థల ప్రతినిధులు చాలా రోజుల నుండి వాపోతూనే ఉన్నారు. వీరి వాదనకు ఏనాడు ప్రాధాన్యతనివ్వని తెలుగు మీడియా, అధికార పార్టీ నాయకులు శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై గళం విప్పిన వెంటనే-విస్తృత స్థాయి కవరేజీ ఇవ్వడం పలు అనుమానాలకు దారితీస్తుంది. ఈ విషయంలో అత్యుత్సా హం ప్రదర్శించే మీడియా చానల్స్‌కు హిందూ ధర్మ పరి రక్షణ కంటే అధికార పార్టీ నాయకులకు సాగిలపడటడమే ముఖ్యమైన విషయంగా తోచిందనేది



స్పష్టమవుతుంది. ఇక హిందువులమని చెప్పుకునే హిందువుల మానసిక స్థితిని పవన్ కల్యాణ్ సరిగా అంచనా వేసినట్లు లేదు. హిందువుల్లో నూటికి 90 మందికి కుల నిష్ట తప్ప ధర్మనిష్ట లేదు. తమ సంస్కృతీ సాంప్రదాయాల పట్ల, తమ మత గ్రంథాల పట్ల సరైన అవగాహన లేదు. 100 సంవత్సరాలుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం అనేకమంది ప్రచారకులు తయారు చేసి, నిరంతరం శ్రమిస్తున్నా హిందువుల ఆలోచన విధానం లో ఆశించిన విధంగా మార్పు రాలేదు.

### శత్రువులు ఎక్కువవుతారు..

ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, కేవలం హిందుత్వ విలువల కోసమే బీజేపీ పనిచేస్తుందనేది సత్యం. అయినప్పటికీ ఆ పార్టీకి కేవలం 37% హిందువులు మాత్రమే ఓట్లు వేస్తారు. హిందుత్వ వ్యతిరేక పార్టీల ఓట్లు చీలిపోవడం వల్ల 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ పూర్తి మెజార్టీ సీట్లు సాధించింది. అదే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈ పార్టీ 240 సీట్లకు పరిమితం కావడానికి కారణాలు సుస్పష్టం. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఉచిత హామీలకు ఓటర్లు లొంగిపోయారనేది వాస్తవం కాదా? ఇలాంటి విషయా లపై అవగాహన లేకుండానే హిందూ ధర్మ రక్షణకు నేను ముందుంటానని పవన్ ప్రకటించడం చాలామందిని ఆశ్చర్య పరిచింది.

ఇక సనాతన ధర్మ రక్షణ కోసం 'సనాతన ధర్మ రక్షణ బోర్డు' ఏర్పాటు అవసరమని ఆయన చేసిన సూచన హర్షనీయం. ఆయనకు హిందుత్వ ముద్ర పడడంతో రాజకీయ శత్రువులు పెరిగే అవకాశం ఉంది. హిందుత్వం కోసం పని చేసేవారికి సహజంగా ముస్లింలు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు ప్రధాన శత్రువులుగా నిలుస్తారు. ఇక కుల పిచ్చితో కునారిల్లుతున్న హిందువులు సైతం శత్రువర్గాల్లో చేరిపోతారు. హిందుత్వ సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు ఆయన ఆలోచనలకు మద్దతు ఇచ్చేదాన్ని బట్టి ఆయన భవిష్యత్తు నిర్ణయం అవుతుందంటే అతిశయోక్తి కాదేమో!

## కేటీఆర్‌ను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారు



**హైదరాబాద్,:** హైడ్రా విషయంలో హైకోర్టు హెచ్చరించినా సీఎం రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తెచ్చారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ అన్నారు. బీజేపీ గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ కు ఆమోదం తెలిపారని, రేవంత్ రెడ్డి పాలనలో కేటీఆర్ కాన్వాయ్ పై దాడి జరిగిందని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ ను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని, మైనంపల్లి కేటీఆర్,హరీష్ రావులపై దాడులు చేస్తామని అంటున్నారని, రేవంత్ రెడ్డి కొట్టండి,చంపండి అనే మాటలను కాంగ్రెస్ నేతలు అమలు చేస్తున్నారన్నారు దాసోజు శ్రవణ్. కొండా సురేఖ మాటలు రాజకీయాలు అంటే అసహ్యం వేస్తోందని, గతంలో సీఎం రేవంత్ రెడ్డి కేటీఆర్ కొడుకుని ఉద్దేశించి అసభ్యంగా మాట్లాడారన్నారు. కేటీఆర్ పదేళ్లు రాష్ట్ర మంత్రిగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతున్నారని, కొండా సురేఖ రాజకీయం కోసం సినిమా పరిశ్రమ వాళ్ళను అవమానించారని ఆయన అన్నారు. సినిమా పరిశ్రమలో ఉన్న వాళ్ళను తప్పుడు వ్యక్తులుగా మంత్రి కొండా సురేఖ చిత్రీకరించారన్నారు. కొండా సురేఖను రాహుల్ గాంధీ మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని, కొండా సురేఖ సమంత,నాగార్జున కాళ్ళు మొక్కి క్షమాపణ కోరాలన్నారు దాసోజు శ్రవణ్. అంతేకాకుండా..'మొన్నటి వరకు ఆంధ్రాలో చూసిన కల్చర్‌ను రేవంత్ రెడ్డి తెలంగాణకు తీసుకువస్తున్నారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదు. మూసీ సుందరీకరణపై పాలసీ డాక్యుమెంట్ ఉందా మూసీ నది రేవంత్ రెడ్డి స్వంత జాగీరు కాదు. మూసీ సుందరీకరణపై పరివాహక ఎమ్మెల్యేలతో మీటింగ్ ఎందుకు పెట్టలేదు. దేశాన్ని ఉద్దరిస్తున్నట్లు కూలుస్తున్నామని రేవంత్ రెడ్డి అంటున్నారు. జీహెచ్ఎంసీకి సంభంధం లేకుండా రేవంత్ రెడ్డి హైడ్రాను పెట్టుకున్నారు. మూర?త్వాన్ని వీడాలి. ఇందిరాగాంధీ గరీబీ హఠావో అనే నినాదాన్ని ఇచ్చింది. కాంగ్రెస్ నినాదం రేవంత్ రెడ్డికి తెలియదు. ఫార్మ్ హౌస్ లు ఇల్లీగల్ గా ఉంటే కూల్చండి. ఇల్లీగల్ నిర్మాణాలను కూల్చాలంటే ప్రభుత్వ నిబంధనలు ఉంటాయి. జీహెచ్ఎంసీని నిర్వీర్యం చేసి హైడ్రా అథారిటీని రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారు. రేవంత్ రెడ్డి ఉన్నంత వరకే మూసీ ఉండాలా మూసీ ఎప్పుడూ ఉండాలంటే రాజ్యాంగబద్దంగా నిర్ణయాలు తీసుకోవాలి. జీహెచ్ఎంసీ ఆఫీసు చెరువులో ఉందని అంటున్నారు. భూసేకరణ పరిహారం చట్టం 2013 లో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో చేసింది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తున్నారు.' అని దాసోజు శ్రవణ్ అన్నారు.

## తిరుమల లడ్డూ కేసుపై సుప్రీం కీలక నిర్ణయం..!



**అమరావతి,:** ఏపీలో తీవ్ర సంచలనం రేపిన తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంలో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో సమగ్ర విచారణ కోరుతూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ ఇప్పటికే ప్రారంభమైంది. అయితే తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో విచారణ జరగకుండా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు చేసిన బహిరంగ ప్రకటనల్ని గత విచారణలో సుప్రీంకోర్టు తప్పుబట్టింది. అంతే కాదు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జరుగుతున్న సిట్ దర్యాప్తుపైనా కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. ఈ మేరకు తిరుమల లడ్డూ పిటిషన్లపై విచారణను ఇవాల్టికి వాయిదా వేసింది. అయితే ఇవాళ సొలిసిటర్ జనరల్ తిరుమల లడ్డూ కల్తీపై సిట్ దర్యాప్తు సరిపోతుందా లేక కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన సీబీఐకి కేసు అప్పగించాలా అన్న దానిపై సుప్రీంకోర్టుకు అభిప్రాయం చెప్పాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఇవాళ విచారణకు సిద్ధమైన సుప్రీంకోర్టు ధర్మాసనం.. ఇతర కేసుల బిజీ కారణంగా విచారణను నేడు ఉదయానికి వాయిదా వేసింది.నేడు ఉదయం పదిన్నర గంటలకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని తెలియజేయాలని, దాని ఆధారంగా తిరుమల లడ్డూ కల్తీ అంశంపై సిట్ దర్యాప్తా లేక సీబీఐ దర్యాప్తా అన్నది తేలుస్తామని ప్రకటించింది. దీంతో నేడు జరిగే విచారణ కీలకంగా మారింది. ఇప్పటికే కేంద్రం అభిప్రాయం తీసుకున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు నివేదిస్తారు. దీని ఆధారంగా నేడు సుప్రీంకోర్టు తన నిర్ణయం ప్రకటించనుంది.

## కొండా సురేఖ పై నాగార్జున పరువు నష్టం దావా..



**హైదరాబాద్,:** మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై సినీ హీరో నాగార్జున కోర్టును ఆశ్రయించారు. నాంపల్లి కోర్టులో క్రిమినల్ డిఫమేషన్ పిటిషన్ దాఖలు చేశారు నాగార్జున తరపు న్యాయవాది. మంత్రి కొండా సురేఖ తన కుటుంబ పరువుకు నష్టం కలిగించారు అని నాగార్జున పిటిషన్ లో పేర్కొన్నారు. నిజానికి నిన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. నాగ చైతన్య విడాకులకు కేటీఆర్ కారణం అని, హీరోయిన్ ల ఫోన్ ట్యాప్ చేసింది నువ్వే (కేటీఆర్) కదా? అని ప్రశ్నించారు. హీరోయిన్ల జీవితాలతో అడుకుంది కేటీఆర్ అన్న ఆమె మత్తు పదార్థాలు అలవాటు చేసింది కేటీఆర్ అని తెలిపారు. కొంతమంది హీరోయిన్లు తొందరగా పెళ్లి చేసుకోవడానికి కారణం కేటీఆర్ అన్నారు. సినిమా ఇండస్ట్రీ నుండి కొందరు హీరోయిన్లు బయటకు వెళ్లిపోవడానికి గల కారణం కూడా కేటీఆర్ అని ఆమె ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు దుమారం రేపుతున్న క్రమంలో నిన్ననే నాగ చైతన్య తండ్రి, హీరో నాగార్జున స్పందించారు. "గౌరవనీయ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారి వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి. బాధ్యత గలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను." అని ఎక్స్‌లో రాసుకొచ్చారు. ఇక ఇప్పుడు ఆయన కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## ఢిల్లీ కాలుష్యం.. చర్యలు తీసుకోకపోవటంపై సుప్రీం ఆగ్రహం



ఢిల్లీ: ఢిల్లీ కాలుష్యంపై సరైన చర్యలు తీసుకోకపోవటంలో విఫలమైనందుకు సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వంతో పాటు హర్యానా, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఢిల్లీ కాలుష్యాన్ని తగ్గించటంపై సమావేశాలు జరపటం తప్ప క్షేత్రస్థాయిలో ఎటువంటి చర్యలు తీసుకోవలేదని అసహనం వ్యక్తం చేసింది. పంట వ్యర్థాలను కాల్చుతూ.. కాలుష్యానికి కారణమవుతున్న రైతులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని సూటిగా ప్రశ్నించింది. ఈ క్రమంలో తమ ఆదేశాలను పాటించటం లేదని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సీఎక్యూఎం)పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హర్యానా, పంజాబ్ ప్రభుత్వాలు పంట వ్యర్థాలు కాల్చిన వారి నుంచి నామమాత్రపు జరిమానాలు మాత్రమే వసూలు చేస్తోందని తెలిపింది. "కాలుష్య నియంత్రణ మండలి చివరి సమావేశం ఆగస్టు 29న జరిగింది. అందులో పంట వ్యర్థాల దహనంపై ఎలాంటి చర్చా జరగలేదు. సెప్టెంబర్ నెలలో ఒక్క సమావేశం కూడా జరగలేదు. సమావేశాలకు చాలా మంది కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు హాజరు కాలేదు. కాలుష్య నియంత్రణపై నిర్లక్ష్యంగా ఉన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి నామమాత్రపు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. దీనిపై ఎటువంటి చర్యలు కూడా తీసుకోవటం లేదు" అని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. ఇక.. ఈ విషయంపై కేంద్రం ప్రభుత్వం, ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ వారంలోగా అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అనంతరం సుప్రీంకోర్టు తదుపరి విచారణ అక్టోబర్ 16కు వాయిదా వేసింది.

# దళితుల్ని వెంటాడుతున్న పూనా ఒప్పందపు ఇనుప సంకెళ్లు!



"చరిత్ర అనేది నిందలు, పొగడ్తలతో కూడిన ఘటనల కథాహారం" అంటాడు అమెరికన్ రచయిత కాటన్ మాథర్, కానీ ఆ నిందలు పొగడ్తలు ఆయా వ్యక్తుల సంఘటనల సామాజిక నేపథ్యాన్ని బట్టి ఉంటాయనేది కాదనలేని మాట. స్వాతంత్రోద్యమంలో తన పాత్రకు, తానెంచుకున్న అహింసా శాంతి మార్గాలకు గాను మహాత్ముడన్న కీర్తిని దక్కించుకున్నాడు గానీ, తన రెండు దశాబ్దాల దక్షిణాఫ్రికా జీవితంలో నల్ల జాతీయుల పట్ల వివక్షాపూరిత వైఖరిని కలిగి ఉన్నాడనే ఆరోపణలు ఒకవైపు నుంచి, భారత్‌లో అంటరానివారి (దళితుల) రాజకీయ హక్కులను, అస్థిత్వాన్ని ధ్వంసం చేశాడనే ఆరోపణ మరోవైపు నుంచి మహాత్మా గాంధీ (మోహన్ దాస్ కరంచంద్ గాంధీ) ని వెంటాడుతూనే ఉంది. భారత ప్రభుత్వ చట్టం-1935 ద్వారా తీసుకువచ్చే రాజ్యాంగ సంస్కరణలు, ఎన్నికల విధానం గురిం చి 1931లో బ్రిటిష్ ప్రభుత్వం విస్తృత స్థాయిలో నిర్వహించిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో మైనారిటీలు, అణగారిన వర్గాల రక్షణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే చర్చ జరిగిం ది. అదే రెండో రౌండ్ టేబుల్ సమావేశం.

### గాంధీ, అంబేద్కర్ విభేదాలకు మూలం

ఈ సమావేశంలో డా. బి.ఆర్ అంబేద్కర్ దళితులకు కావాల్సిన ప్రత్యేక రాజకీయ రక్షణలు హక్కు ల అవసరం గురించి తన వాదనను వినిపిస్తూ హిందూమత చట్రం అవతల ఉన్న అంటరానివారి రక్షణకు కేవలం మతపరమైన సంస్కరణలు సరిపోవని కులాన్ని, దాని దాడిని ఎదుర్కోవాలంటే న్యాయబద్ధమైన రాజకీయ విధానాలు, చట్టాలు కావాలని కోరుతూ వాళ్లకు కూడా మిగితా మైనా రిటీ వర్గాల మాదిరిగానే వారి ప్రతినిధులను వారే ఎన్నుకునే విధంగా ప్రత్యేక నియోజకవర్గాలను ప్రకటించాలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ ఆ వాదనను వ్యతిరేకిస్తూ అసలు దళితులకు ప్రత్యేక రాజకీయ రక్షణలు నియోజకవర్గాలు అవసరం లేదని అగ్రకులాల మనసుల్ని మార్చడం మాత్రమే హరిజనుల సమస్యకు పరిష్కారమని, అందుకు కాంగ్రెస్ తగు చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వానికి తెలియజేశారు. కుల వ్యవస్థ చెక్కుచెదరని స్వాతంత్ర్యం కావాలనేది గాంధీ కోరిక, స్వాతంత్ర్యంతో పాటు సమానత్వం రావాలని, కులవివక్ష, అంటరానితనం, బానిస త్వం పోవాలనేది అంబేద్కర్ పోరాటం. ఈ ఘర్షణలో భాగంగా గాంధీ - అంబేద్కర్‌ల మధ్య ఉన్న సైద్ధాంతిక విభేదాలు పతాకస్థాయికి చేరుకున్నాయి. మరుసటి సంవత్సరం, 1932 ఆగస్టు 4 నాడు ప్రధానమంత్రి రాంసే మెక్‌డోనాల్డ్ ఆధ్వర్యంలో బ్రిటిష్ ప్రభుత్వం అంబేద్కర్ డిమాం డ్లకు అనుకూలంగా కమ్యూనల్ అవార్డు పేరు మీద ప్రత్యేక నియోజకవర్గాలు ప్రకటించింది.

### అంబేద్కర్‌కి వ్యతిరేకంగా నాయకులను పోగేసి..

ఆ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, అంటరానివారికి ప్రత్యేక నియోజకవర్గాలు ఇవ్వటం హిందూ సమాజాన్ని అస్థిరం చేస్తుంది కాబట్టి ఉమ్మడి నియోజకవర్గాల్లో భాగంగానే వారిని ఉంచాలని కోరుతూ పూనా జైలు నుంచి లేఖలు రాసి అక్కడే ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు గాంధీ. బదులుగా బ్రిటిష్ ప్రభుత్వం అంటరానివారికి కనీస రక్షణలు కొంత కాలానికైనా అవసరమని తాము భావిస్తున్నట్లు తెలపటం గాంధీని, కాంగ్రెస్ శ్రేణులను కలవరపెట్టింది. గాంధీ ఆరోగ్యం క్షీణిస్తుందని అందుకు జరిగే పరిణామాలకు పూర్తి బాధ్యత అంబేద్కర్ వహించాలని కాంగ్రెస్ నాయకులు తమ మీడియా ద్వారా అంబేద్కర్‌ను దళితుల్ని భయభ్రాంతులకు గురిచేశారు. అటు ఆ ప్రచారం చేస్తూనే ఎంసీ రాజా లాంటి దళిత నాయకులను అంబేద్కర్‌కు వ్యతిరేకంగా పోగేసి ప్రత్యేక నియోజకవర్గాలు అవసరం లేదని ఒత్తిడి చేశారు.

### రెండింటికి మధ్యలో నలిగిపోయి..

"ఆ నిరాహారదీక్షలో ఆదర్శమేమీ లేదు, అదొక హీనమైన చర్య, అది ముమ్మాటికీ అంటరానివారి ప్రయోజనాలకు వ్యతిరేకం. అణిచివేతకు గురవుతున్న వారికి రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కు ల్ని వదులుకుని హిందువుల దయాదాక్షిణ్యాల మీద బతకమని చేసిన క్రూర బలప్రయోగ"మని గాంధీ దీక్షను ఖండిస్తూ తన రాజకీయాలు గాంధీకి వ్యతిరేకంగానే కొనసాగించాడు అంబేద్కర్. ఒకవైపు దళితుల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే హక్కులు, మరోవైపు క్షీణిస్తున్న గాంధీ ఆరోగ్యం రెండింటిలో నలిగిపోయి అంబేద్కర్ తన పోరాటాన్ని పక్కనపెట్టి పూనా జైలులో 1932 సెప్టెంబర్ 24 నాడు జరిగిన ఒడంబడికతో గాంధీ దీక్ష విరమణకు కారణమయ్యాడు. ఫలితంగా ప్రత్యేక నియోజకవర్గాల స్థానంలో రిజర్వుడు నియోజకవర్గాలు వచ్చాయి అదే విధానం ఇప్పటికీ కొనసాగుతున్నది.

### మా చేతులతో మా గొంతులు కోసుకున్నాం..

అంబేద్కర్ ఊహించినట్లుగానే దళితుల కోసం గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ చేస్తుందన్న పోరాటం మసకబారింది, ఆలయ ప్రవేశం కోసం మద్రాసు కేంద్రంగా తెచ్చిన చట్టాలను దళిత నాయకులే వ్యతిరేకించేటట్టు స్వయంగా కాంగ్రెస్ నాయకులే ఎత్తుగడలు వేశారు. జరిగిన నష్టం తెలుసుకున్న ఎంసీ రాజా లాంటి నాయకులు "మేము కాంగ్రెస్ అగ్రకుల నాయకులతో ఉమ్మడి నియోజకవర్గాల ప్రతిపాదనకు ఒప్పుకుని మా స్వాతంత్ర్యాన్ని ధ్వంసం చేసుకున్నాం మా చేతులతో మా గొంతులు కోయించే కుట్రలకు బలయ్యాం" అని అన్నారు. ఉమ్మడి నియోజకవర్గాల విషయంలో గాంధీ పంతం నెగ్గింది కానీ ఆయన చెప్పిన మానసిక మార్పు ఎటూ సాగటం లేదు, ఆయన ప్రతినిధిగా ఉన్న కాంగ్రెస్ పార్టీ అయినా, ఆయనను చంపినవాళ్ల వారసులుగా ముందుకొచ్చిన పార్టీ అయినా దళితుల పట్ల ఇప్పటికి అదే వైఖరిని చూపిస్తున్నాయి. ఏ పార్టీ కూడా కులం మీద గానీ అది వేసుకున్న సంస్కృతి ముసుగు మీద గానీ చిత్తశుద్ధితో దాడి చేయలేదు.

### నాటి ఇనుప సంకెళ్లు ఇంకా తెగలేదు..!

రిజర్వుడు స్థానాల్లో నుంచి ఎన్నికయ్యే నాయ కులు, వారి పార్టీల ప్రయోజనాలు మాత్రమే కాదు ఆయా నియోజకవర్గాల్లో ఉన్న దళితేతర హిందూ ఓటర్ల ప్రయోజనాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా నడుచుకోవాల్సి ఉంటది. వాళ్ళను నొప్పించే పని ఏది చేయకూడదు. ఆఖరుకు అది ఆ నాయకుల వ్యక్తిగత లేదా దళితుల కనీస మాన వ మర్యాదను కాపాడే పని అయినా సరే. ఆధ్యా త్మిక స్థలాలను సందర్శించాలంటే ఇప్పటికీ దళి తుల వెంట జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎస్సీ కమిషన్ల ప్రతినిధులు ఉండాల్సిన పరిస్థితే ఉన్నది. సాక్షాత్తు పార్లమెంట్ సభ్యులను ఆపివేసిన ఘటనలు, దళితులు పెళ్లి చేసుకున్న ఆలయాలను మూసివేయటం లాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయి. హిందూ మతం పేరు మీద 92 ఏళ్ల క్రితం పూనా జైలు కేంద్రంగా గాంధీ వేసిన ఇనుప సంకెళ్లు ఇప్పటికీ దళితులు విముక్తి, ఆత్మగౌరవం, స్వతంత్ర సామాజిక రాజకీయ అస్తిత్వం కోసం చేస్తున్న పోరాటాలను కట్టడి చేస్తూనే ఉన్నాయి.

# ప్రమాదపుటంచుల్లో పశ్చిమాసియా!

జరుగుతున్న పరిణామాలను చూస్తే మధ్య ప్రాచ్యం ఏ క్షణంలోనైనా మంటల్లో మాడిపోయే ప్రమాదం కనిపిస్తోంది. ఏడాది కాలంగా గాజాలో వేలాది మందిని ఊచకోతకోస్తూ మారణహోమానికి పాల్పడుతున్న ఇజ్రాయిల్ను పల్లెత్తు మాట అనని పశ్చిమదేశాలు మంగళవారంనాడు ఇరాన్ జరిపిన క్షిపణిదాడితో 'ఇంత ఘోరమా' అన్నట్లు నాటకాలు ఆడుతు న్నాయి. ఏడాదిగా గాజాలో జరుపుతున్న మారణకాండగానీ, ఆ దాడికి ముందు ఇజ్రాయిల్ సేనలు లెబనాన్లోకి ప్రవేశించి గ్రామాలకు గ్రామాల పౌరులను ఖాళీ చేయించేందుకు బాంబులు వేయటం సదరు అపర 'మానవతామూర్తుల'కు కనిపించలేదు. లెబనాన్లో తన రివల్యూషనరీ గార్డుల కమాండర్ అబ్బాస్ను హిజబుల్లా నేత నస్రల్లాతో పాటు హత్య చేసిన ఇజ్రాయిల్ చర్యకు ప్రతీకారంగా తాను జరిపిన దాడి ముగిసిందని ఇరాన్ ప్రకటించింది. గతంలో సిరియాలో తమ నేతలను హత్య చేసినందుకు గాను ఇరాన్ ఇదే మాదిరి ఒక రోజు క్షిపణి దాడి జరిపిన సంగతి తెలిసిందే. నాటి దాడిలో 140 క్షిపణులను ప్రయోగించగా ఈసారి 180 వచ్చినట్లు ఇజ్రాయిల్ చెబుతున్నది. తాజా దాడి అంతకు ముందు జరిపిన దాని కంటే తీవ్రమైనదని చెబుతున్నారు. దీనికి స్పందనగా పశ్చిమదేశాల మాటలు, చేతలు, ఇజ్రాయిల్ ప్రకటనలను చూస్తే పరిస్థితి చేయిదాటేట్లు కనిపిస్తున్నది. తమ క్షిపణులు లక్ష్యాలను తాకినట్లు ఇరాన్ చెప్పగా అబ్బే అలాంటిదేమీ లేదు తమ రక్షణ వ్యవస్థలు వాటిని మధ్యలోనే అడ్డుకున్నట్లు ఇజ్రాయిల్ చెప్పుకుంది. పశ్చిమదేశాల అంచనా ప్రకారమే ఇరాన్ వద్ద మూడువేల ఖండాంతర క్షిపణులున్నట్లు వార్తలు వచ్చాయి.తాజాగా తాము ప్రయోగించిన క్షిపణి ఫతా-1 ఆధునికమైనదని, ధ్వని కంటే ఐదురెట్ల వేగంతో గంటకు 6,100 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదని లక్ష్యాలను మూడువందల మీటర్ల ఖచితత్వంతో విధ్వంసం సృష్టించగలదని ఇరాన్ ప్రకటించింది. అయితే ఇజ్రాయెల్ వద్ద లేదా దానికి సరఫరా చేసే పశ్చిమ దేశాల వద్ద అంతకంటే ఆధునికమైన ఆయుధాలు ఉన్నమాట కూడా వాస్తవం. అందువలన వాటిని మదింపు వేసుకున్న తరువాత పరస్పరం తారసిల్లితే ప్రపంచం మొత్తం ప్రభావితం కావటం అనివార్యం.అదే జరిగితే దానికి ఇజ్రాయిల్, దానికి వెన్నుదన్నుగా ఉంటున్న పశ్చిమదేశాలదే బాధ్యత అవుతుంది. యుద్ధ మంటూ ప్రజ్వరిల్లితే అది ఒకదేశానికే పరిమితం కాదు, ముందుగా బలయ్యేది సామాన్య జనం అని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. ఇజ్రాయిల్ , పశ్చిమదేశాలు ఎంతగా రెచ్చగొడుతున్నా ఇరాన్తో సహా అనేకదేశాలు సంయమనం పాటిస్తున్నాయి. సహనానికి కూడా ఒక హద్దు ఉంటుంది. ఇరాన్ వదలిన కొన్ని క్షిపణులను మధ్యధరా సముద్రంలో తిష్టవేసిన




తమ రెండు నౌకదళ డిస్ట్రాయర్లు కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. అదే విధంగా జోర్డాన్లో పశ్చిమదేశాలు ఏర్పాటు చేసిన వ్యవస్థలు కూడా కొన్నింటిని కూల్చివేసినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. తదుపరి చర్యల గురించి చురుగ్గా చర్చిస్తున్నట్లు జోబైడెన్ చెప్పాడు. ఎలాంటి తప్పులు చేయకుండా మద్దతు ఇవ్వాలని తన యంత్రాంగాన్ని హెచ్చరించాడు. తమ మిలిటరీ వనరులను ఆ ప్రాంతానికి తరలిస్తున్నట్లు ఫ్రాన్సు ప్రకటించింది. అంటే పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్ తరపున రంగంలోకి దిగినట్లే.వాటిని వ్యతిరేకించే దేశాలు ఈ పరిస్థితిని చూస్తూ ఉండజాలవు. తాజా పరిస్థితిని చూస్తే రెండు పక్షాలుగా ప్రపంచం సమీకృతం కావటాన్ని పశ్చిమదేశాలు వేగిరం చేస్తున్నాయి. కయ్యానికి కాలుదువ్వుతున్నాయి. మధ్యవర్తులుగా నటిస్తూ శాంతి కబుర్లు చెప్పే తోడేళ్లు తమ మేకతోళ్లను తీసిపక్కన పడేస్తున్నాయి. ఆత్మరక్షణ పేరుతో యూదు దురహంకారులను నిస్సిగ్గుగా సమర్థిస్తున్నాయి. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, ఆస్ట్రేలియా, జపాన్, జర్మనీ నేతలు ఇజ్రాయిల్కు మద్దతుగా నిలిచాయి. లెబనాన్పై ఇజ్రాయిల్ దాడిని టర్కీ ఖండిస్తూ తక్షణమే ఐరాస జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేసింది. నెతన్యాహు మరో హిట్లర్గా మారాడని వర్ణించింది.రష్యా కూడా ఇరాన్ చర్యను సమర్ధించింది. దీనికి అమెరికా వైఖరే కారణమని చెప్పింది. ఎమెన్,లెబనాన్ కూడా ఖండించాయి. చైనా ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ ఇరాన్కు అన్ని విధాలుగా మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే.ఇరు పక్షాలూ తమ ఆయుధాల పనితీరును పరీక్షిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇజ్రాయిల్, ఉక్రెయిన్లకు పశ్చిమదేశాలు తమ ఆయుధాలను అందించినట్లే రష్యా తన దగ్గర ఉన్నవాటిని అవసరమైతే రానున్న రోజుల్లో ఇరాన్కు అందజేసినా ఆశ్చర్యం లేదు. బాధ్యత రెండువైపులా ఉండాలి తప్ప ఒకవైపే అంటే కుదిరే రోజులు కావివి.

# అగ్ని స్నానమాచరించే అమ్మవారు..! సైన్సుకే అంతు చిక్కని మిస్టరీ!

ఇవాళ నుంచే శరన్నవరాత్రులు ప్రారంభం. తొలి రోజు నుంచి చివరి రోజు వరకు వివిధ అలంకారాలతో, స్తోత్ర పారాయణాలతో అమ్మవారిని భక్తులు కొలుచుకుంటారు. ఈ పర్వదినాల్లో పలువురు అమ్మవారి శక్తి పీఠాలను దర్శించి తరిస్తారు. ఎన్నో పుణ్యక్షేత్రాలకు ఆలవలం అయిన ఈ పుణ్యభూమిలో స్వయంగా అమ్మవారే వచ్చి కొలువై భక్తులను రక్షిస్తున్న అద్భుత ఆలయాలు కూడా ఉన్నాయి. వాటి వైభవం అంత ఇంత కాదు. అలాంటి అద్భుత పుణ్యక్షేత్రాల్లో ఒకటి రాజస్థాన్‌కి చెందిన ఇడాన మాత ఆలయం. ఈ ఆలయంలో జరిగే అద్భుతం సైన్సుకే అంతు చిక్కని మిస్టరిగా చెప్పొచ్చు. ఈ నవరాత్రులు పురస్కరించుకుని ఆ ఆలయ విశిష్టత గురించి సవివరంగా తెలుసుకుందామా..!. రాజస్థాన్‌లోని ఉదయపూర్‌కి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న గాయత్రి శక్తి పీఠ్ ఆలయంలో దుర్గమ్మ ఇడాన మాతగా పూజలందుకుంటోంది. ఈ అమ్మవారికి చైత్రమాసంలో నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఆ సమయంలో జరిగే అద్భుతం తిలకించేందుకు భక్తులు బారులు తీరి ఉంటారు. ఆ నవరాత్రుల్లో తొలిరోజు అమ్మవారు అగ్నిస్నాన మాచరిస్తుందట. ఉన్నట్టుండి సడెన్‌గా దానంతట అవే అగ్నికీలలపు పుట్టి అమ్మవారికి స్నానం చేయిస్తున్నట్లుగా సర్వత్రా మంటలు వ్యాపిస్తాయి. అయితే ఇక్కడ అమ్మవారి ఆలయం చతురస్రాకారంలో ఉంటుంది. ఈ ఆలయానికి పైకప్పు ఉండదు. దాదాపు 10 నుంచి 20 అడుగులు మేర అగ్నికీలలు దానంతట అవిగా ఉద్భవిస్తాయట. ఆ సమయంలో



అమ్మవారికి సమర్పించిన నైవేద్యాలు, వస్త్రాలు బూడిద అవుతాయే తప్ప అమ్మవారి విగ్రహం చెక్కు చెదరదట. అంతేగాదు ఈ విగ్రహం వేల ఏళ్ల నాటిదని స్థానికులు చెబుతున్నారు. ఇలా ఏటా ఈ నవరాత్రుల ప్రారంభమయ్యే తొలి రోజునే అగ్ని స్నానమాచరిస్తారట. అప్పటి దాక ఆలయంలో పూజల జరుగుతూ కోలహాలంగా ఉంటుందట. ఎప్పుడు సంభవిస్తుందో.. ఎలా జరుగుతుందో.. తెలయదు గానీ, ఉన్నట్టుండి హఠాత్తుగా ఆలయం చుట్టూ అగ్నికీలలు ??వ్యాపిస్తాయని చెబుతున్నారు స్థానికులు. ఇలా ఎందుకు జరుగుతుందనేది సైన్సుకే అంతు చిక్కని మిస్టరీలా మిగిలింది. దీనిపై ఎన్నో ఏళ్లుగా పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు సైతం కారణం ఏంటనేది నిర్ధారించలేకపోయారు. విచిత్రం ఏంటంటే అక్కడ మంటలు అంటుకునేలా అగరబత్తులు వంటివి ఏం వెలిగించరట. ఇక పురాణల ప్రకారం..వనవాస సమయంలో పాండవులు ఈ అమ్మవారిని దర్శించి పూజించారని కథనం. అలాగే మరో కథనం ప్రకారం ఆసియాలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు "జైసమంద్"ను నిర్మించే క్రమంలో రాజస్తాన్ రాజు జై సింగ్ ఈ ఆలయానికి చేరుకుని పూజలు చేశారని అప్పటి నుంచే ఈ అమ్మవారు "ఇడానా మాత"గా పూజలు అందుకుంటోందని చెబుతుంటారు. చాలామంది భక్తులు ఈ వింత చేసేందుకు ఈ ఆలయానికి తరలివస్తుంటారని చెబుతున్నారు.

### త్రిశూలం విశిష్టత..

పక్షవాత రోగులు, మానసిక విలాంగులు ఈ ఆలయాన్ని దర్శిస్తే రోగం నుంచి విముక్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. ఈ ఆలయంలో అనేక త్రిశూలాలు దర్శనమిస్తాయి. అవి ఆ అద్భుతం జరిగినప్పుడూ..మంటలు పూర్తయిన తర్వాత భక్తులు అమ్మవారికి త్రిశూలాన్ని సమర్పిస్తారట. అయితే ఈ త్రిశూలాన్ని సంతానం లేని మహిళలు పూజిస్తే.. సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం.

## సన్న వడ్లకు 500 బోనస్.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



హైదరాబాద్: తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సన్నవడ్లకు ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని వ్యవసాయ అధికారులను సీఎం ఆదేశించారు. సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్.. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు వేల ఐకేపీ సెంటర్లు ఏర్పాటు చేయాలి. అవసరమైన చోట కొత్త ఐకేపీ సెంటర్లు కూడా పెట్టాలి. సన్నవడ్ల కొనుగోలుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి. ఐకేపీ సెంటర్లకి సీరియల్ నెంబర్లు ఇవ్వాలి. సన్నవడ్లపై ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలి. ధాన్యం కోసం గోనె సంచులు అందుబాటులో ఉండాలి. ధాన్యం కొనుగోలులో వ్యవసాయ అధికారులు భాగం కావాలి. కొనుగోలు చేసిన ధ్యానం వెంటనే తరలించేందుకు ఏర్పాట్లు చేయాలి. ఐకేపీ సెంటర్లలో ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు ప్రతీరోజూ రెండు గంటల పాటు ధాన్యం కొనుగోలుపైన సమీక్ష జరపాలి. ధాన్యం కొనుగోళ్లపైన కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలి. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాల్సిందే. ధాన్యంలో తాలు, తరుగు, తేమ పేరుతో రైతులను మోసం చేసేవారిని సహించవద్దు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి. రాష్ట్రంలో వంద శాతం రైతులు సన్నబియ్యం పండించేలా చొరవ చూపించాలి. వాతావరణ శాఖ నుంచి వచ్చే సూచనల ప్రకారం ఐకేపీ సెంటర్లలో కొనుగోళ్లు ఏర్పాట్లు చేయాలి అంటూ అధికారులను ఆదేశించారు.

## జగన్ క్యాంప్ ఆఫీస్ ఫర్నిచర్ పై ప్రభుత్వానికి వైసీపీ లేఖ-ఏం చేయాలంటే



**అమరావతి,:** ఏపీలో అధికారం కోల్పోయిన తర్వాత మాజీ సీఎం వైఎస్ జగన్ అప్పటివరకూ ఉపయోగించుకున్న క్యాంప్ ఆఫీస్ ఫర్నిచర్ విషయంలో అధికార టీడీపీ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఇవాళ ప్రభుత్వానికి ఓ లేఖ రాసింది. ఫర్నిచర్ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సాధారణ పరిపాలన శాఖకు వైసీపీ తరఫున ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈ లేఖ రాశారు. దీంతో ప్రభుత్వం ఈ లేఖపై ఎలా స్పందిస్తున్నది ఆసక్తికరంగా మారింది. గత సీఎం క్యాంప్ ఆఫీస్‌లో ఉన్న ఫర్నీచర్‌పై జీఏడీ డిప్యూటీ సెక్రటరీకి వైయస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి లేఖ రాశారు. ఇందులో ఆయన క్యాంప్ ఆఫీసులో ఫర్నీచర్ వెంటనే తీసుకుపోవాలని జీఏడీని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే 4సార్లు లేఖ రాశామని, తేదీలతో సహా వెల్లడించారు. ఆ ఫర్నీచర్‌ను వెనక్కు తీసుకునే ఉద్దేశం ఉందా? లేదా? అని అధికారుల్ని ఎమ్మెల్సీ సూటిగా ప్రశ్నించారు. కేవలం నిందలు మోపడానికే, దీనిపై స్పందించడం లేదా అని వైయస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫర్నీచర్‌ను తీసుకుపోవడం వీలు కాకపోతే, ఎక్కడికి పంపాలో చెప్పాలని ఆయన లేఖలో కోరారు. ఒకవేళ ఆ ఫర్నీచర్‌ను వెనక్కు తీసుకోవడం ఇష్టం లేకపోతే, వాటి ఖరీదు చెబితే చెల్లిస్తామన్ని కూడా వైయస్సార్‌సీపీ ఆఫర్ చేసింది.నాటి సీఎం క్యాంప్ ఆఫీస్‌ను పార్టీ కేంద్ర కార్యాలయంగా మార్చినందువల్ల, ఈ ఫర్నీచర్ వల్ల ఆఫీస్‌లో స్థలాభావం నెలకొందని లేఖలో స్పష్టం చేసింది. ఏ విషయమో వెంటనే చెప్పాలని ప్రభుత్వాన్ని కోరింది.

## తిరుమలను యూటీగా ప్రకటించాలి : కే. ఏ. పాల్



**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ లో గత కొద్ది రోజుల నుంచి తిరుమల లడ్డు, ప్రసాదం వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వివాదం పై కే.ఏ.పాల్ స్పందించారు. ముఖ్యంగా తిరుమల తిరుపతి వివాదం పై నేను వేసిన పిటిషన్ లిస్ట్ అయిందని.. నేను వేసిన పిటీషన్ అత్యవ సరంగా విచారించాలని సుప్రీం కోర్టును కోరాను. కోట్లాది మంది భక్తుల మనోభావాలతో చెలగాటం ఆడొద్దు అన్నారు. తిరుమల తిరుపతిని యూటీగా చేయాలని పిటిషన్ లో నా ప్రేయర్ అని తెలిపారు కే.ఏ.పాల్. లడ్డు విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు డ్రామాలు క్రియేట్ చేశాడు. ఎన్డీఏ కూటమి నుంచి చంద్రబాబును సస్పెండ్ చేయాలన్నారు. మోడీని చంద్రబాబు టెర్రరిస్ట్ అన్నారు. సిట్ ను చంద్రబాబు నాయుడు ప్రభావితం చేస్తారు. ఇక పవన్ కళ్యాణ్ డ్రామాలు మానేయాలి. తక్షణమే క్షమాపణలు చెప్పాలి. చంద్రబాబు మారు మనసు పొందాలని పవన్ కళ్యాణ్ దీక్ష చేయాలని కే.ఏ.పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# ప్రమాదంలో ప్రపంచం









వరస సంక్షోభాలతో నిరంతరం నెత్తురోడే పశ్చిమాసియా అందరూ చూస్తుండగానే పూర్తి స్థాయి యుద్ధంలోకి జారుకున్నట్టు కనబడుతోంది. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్, మరో ప్రధాన నగరం జెరూసలేంలపై మంగళవారం రాత్రి ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడటం, ఆ వెంటనే హెజ్బొల్లా మిలిటెంట్లు టెల్‌అవీవ్‌లోని మొసాద్ ప్రధాన కార్యాలయంపై క్షిపణులతో దాడిచేయటం...ఇజ్రాయెల్‌కు దన్నుగా తాము సైతం రంగంలోకి దిగుతామని అమెరికా హెచ్చరించటం పరిస్థితులు వికటిస్తున్నాయన్న సంకేతాలిస్తున్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ నేరుగా తలపడటం ఇక లాంఛనం. ఒకపక్క తన కవ్వింపు చర్యలే ఇరాన్‌ను ప్రతీకారదాడికి పురిగొల్పాయని బట్టబయలైనా ఇరాన్ దాడిని వ్యతిరేకించలేదన్న కారణంతో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్‌ను 'అవాంఛిత వ్యక్తి'గా ప్రకటించి, తమ దేశంలో అడుగుపెట్టనీయబోమని నిషేధం విధించటం ఇజ్రాయెల్ తెంపరితనానికి నిదర్శనం. శరపరంపరగా వచ్చిపడుతున్న క్షిపణులను పూర్తిగా నిరోధించటం ఇజ్రాయెల్ గర్వంగా చెప్పుకునే రక్షణ ఛత్రం ఐరన్ డోమ్ వల్ల కూడా కాలేదంటే ఇరాన్ దాడి తీవ్రత ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. ప్రాణనష్టం పెద్దగా లేకపోయినా భారీ భవనాలు నేలమట్టం కావటం, పౌరులు కకావికలై పరుగులు తీయటం, ప్రభుత్వాదేశాలతో పది లక్షలమంది ప్రజలు బంకర్లలో తలదాచుకోవటం ఇటీవలికాలంలో ఇదే మొదటిసారి. గాజాలో తన లక్ష్యం పూర్తిచేయగలిగానని భావిస్తున్న ఇజ్రాయెల్... రెండురోజుల క్రితం లెబనాన్‌పై పంజా విసరడం ప్రారంభించింది. హెజ్బొల్లా నేత నస్రల్లాను హతమార్చింది. ఆ సమయానికి ఆయనతో పాటున్న తమ రెవల్యూషనరీ గార్డ్స్ జనరల్ అబ్బాస్ నిల్ఫోరుషాన్ సైతం ప్రాణాలు కోల్పోవటం ఇరాన్ జీర్ణించుకోలేకపోతోంది. అందుకే అది తాజా దాడికి దిగింది. నిజానికి ఇరాన్‌ను ఏనాడూ ఇజ్రాయెల్ ప్రశాంతంగా ఉండనీయలేదు. అది అణ్వాయుధ దేశంగా మారవచ్చునన్న భీతితో గూఢచర్యం సాగిస్తూ పేరెన్నికగన్న శాస్త్రవేత్తలను... ప్రభుత్వంలో, సైన్యంలో కీలకపాత్ర పోషిస్తున్న వారిని హతమార్చటం ఇజ్రాయెల్ ఒక విధానంగా పెట్టుకుంది. మొన్న ఏప్రిల్‌లో సిరియాలోని డమాస్కస్‌లో ఇజ్రాయెల్ సాగించిన దాడిలో ఇరాన్‌కు చెందిన సైనిక నిపుణుడు, దౌత్యవేత్త మరణించారు. జూలైలో హెజ్బొల్లా నాయకుడు ఇస్మాయెల్ హనియేను ఇరాన్‌లో ఉండగా ఇజ్రాయెల్ హతమార్చింది. ఇలాంటి ఉదంతాలు జరిగిన ప్రతిసారీ డ్రోన్‌లతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగినా వాటివల్ల ఏనాడూ ఇజ్రాయెల్ పెద్దగా నష్టపోలేదు.

ఇరాన్ దాడి అనంతరం అంతర్జాతీయ మార్కెట్‌లో బుధవారం ముడి చమురు ధర భగ్గున మండిన తీరు సమీప భవిష్యత్తులో ముంచుకురాబోతున్న ఆర్థిక సంక్షోభాన్ని సూచిస్తోంది. ఇజ్రా యెల్ దాదాపు ఏడాదికాలంగా అన్ని రకాల వినతులనూ బేఖాతరు చేసి గాజా, వెస్ట్‌బ్యాంక్‌లలో సాగిస్తున్న నరమేధం తొలుత పశ్చిమాసియానూ, ఆ తర్వాత ప్రపంచాన్నీ యుద్ధం అంచుల్లోకి నెడుతున్నదని విశ్లేషకులు హెచ్చరిస్తూనే ఉన్నారు. నిరుడు అక్టోబర్ మొదటివారంలో ఇజ్రాయెల్ భూభాగంలోకి హమాస్ మిలిటెంట్లు చొరబడి 1,200 మంది పౌరులను హతమార్చి, మరో 695 మందిని అపహరించుకుపోవటం ద్వారా హమాస్ దుస్సాహసానికి పాల్పడింది. ఇది ఉగ్రవాద చర్యగా ప్రకటించిన దేశాలు సైతం అనంతర ఇజ్రాయెల్ దాడులను అంగీకరించలేదు. ఐక్యరాజ్య సమితి ఖండించింది. అమెరికా కూడా గాజా నరమేధం విరమించుకోవాలని ఇజ్రాయెల్‌ను కోరిన మాట వాస్తవం. అలాగని అది ఏనాడూ ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరా ఆపలేదు. ఫలితంగా ఇంతవరకూ దాదాపు 45,000 మంది గాజా పౌరులు మరణించారని అంటున్నారు. ఒకసారంటూ యుద్ధం మొదలైతే దాని గమనం, ముగింపు ఎవరి చేతుల్లోనూ ఉండవు. దాని తోవ అది వెదుక్కుంటుంది. రెండో ప్రపంచ యుద్ధ పర్యవసానాలు చూశాక మళ్లీ ఆ ఉత్పాతం జరగనీయరాదని ప్రపంచ దేశాలు ప్రతినబూనాయి. ఎందుకంటే ఆ యుద్ధంలో అయిదున్నర కోట్ల మంది సాధారణ పౌరులు, మరో రెండున్నరకోట్లమంది సైనికులు మరణించారు. కోట్లాదిమంది క్షతగాత్రులయ్యారు. ఒక్క సోవియెట్ యూనియన్‌లోనే దాదాపు రెండున్నర కోట్లమంది మరణించారు. మరో 90 లక్షలమంది వరకూ వ్యాధుల బారినపడ్డారు. కానీ విస్తరణ కాంక్షతో తహతహ లాడే అగ్రరాజ్యాలు తమ ట్కర్రీప్తి జం వదులుకోలేదు. ఆ వెనువెంటనే తమకు అలవాటైన యుద్ధ క్రీడ ప్రారంభించాయి. వర్తమాన పరిణామాలు దాని పర్యవసానమే. న్యూయార్క్ టైమ్స్ పరిశోధక పాత్రికేయురాలు అనీ జాకబ్‌సన్ యుద్ధం వల్ల మానవాళికి కలగబోయే హాని గురించి చెప్పిన అంశాలైనా అగ్రరాజ్యాల కళ్లు తెరిపించాలి. అణ్వాయుధ యుద్ధం కేవలం 72 నిమిషాల్లో భూగోళంపై 60 శాతం జనాభాను తుడిచిపెడుతుందని హెచ్చరించారామె. ఇజ్రాయెల్‌కు అమెరికా అండదండలున్నట్టే ఇరాన్‌కు రష్యా, చైనాల ఆశీస్సులున్నాయి. దానికి హమాస్, హిజ్బొల్లా గ్రూపులు, యెమెన్‌లోని హౌతీలు, ఇరాక్, సిరియాల్లోని షియా మిలిటెంటు సంస్థలూ మరింత దగ్గరవుతాయి. ఇజ్రాయెల్‌తో సాన్నిహిత్యం నెరపుతున్న ఈజిప్టు, జోర్డాన్‌లకూ, ఆ తోవనే వెళ్తున్న సౌదీ అరేబియాకూ సంకటస్థితి ఏర్పడుతుంది. ఈ వైరిపక్షాలన్నీ కొంత హెచ్చు తగ్గులతో ప్రపంచాన్ని సర్వనాశనం చేయగల మారణాయుధాలతో సంసిద్ధంగా ఉన్నాయి. అందుకే పాలస్తీనా ఆవిర్భావానికి సహకరించటం, దుందుడుకు విధానాలకు స్వస్తిపలకడం వంటి చర్యలే పశ్చిమాసియాకూ... మొత్తం ప్రపంచానికీ ప్రశాంతతనిస్తాయని ఇజ్రాయెల్ గుర్తించాలి. అమెరికా వివేకంతో మెలిగి సామరస్య ధోరణులకు తోడ్పాటునందించాలి.

# అమెరికా వైఖరి ఎవరికి లాభం?



ఒకవైపు ఇజ్రాయెల్, ఇరాన్ పేట్రేగిపోవడానికి, మరోవైపు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతుండడానికి అగ్రరాజ్యం అమెరికా వైఖరియే పరోక్ష కారణంగా విశ్లేషకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలు నిజమనడానికి వెనుక నుండి ఒక వర్గానికి ఏకపక్షంగా అమెరికా కొమ్ముకాస్తున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. మంగళవారం (అక్టోబర్ 1) రాత్రి 10.30 గంటల ప్రాంతంలో ఇరాన్ అకస్మాత్తుగా ఇజ్రాయెల్‌పై క్షిపణుల వర్షం కురిపించింది. ఒక అరగంటసేపు ఇజ్రాయెల్‌ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు బైడెన్ తన సైన్యానికి ఇజ్రాయెల్‌కు సహాయంగా రంగంలోకి దూకాలని పిలుపు ఇవ్వడం తీవ్రంగా ఆక్షేపించవలసిన విషయం. ఇరాన్ క్షిపణుల దాడి చేస్తుందని అంతకు రెండు గంటలకు ముందే ఇజ్రాయెల్‌ను హెచ్చరించడం కూడా ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. పశ్చిమాసియాలో రావణ కాష్ఠంలా రణజ్వాలలు ఎగసిపడుతుంటే మధ్యవర్తిత్వం వహించి ఆయా దేశాల మధ్య ప్రతీకారాగ్నిని చల్లార్చవలసిన అగ్రరాజ్యం ఆ మంటలకు చలికాచుకుంటుండడంలో వ్యూహం ఏమిటి? ఇజ్రాయెల్, హమాస్, ఇరాన్ వీరంతా ఒకరినొకరు దాడులతో, ప్రతిదాడులతో దేశాలను శ్మశానంగా మార్చి, ప్రజానీకంలో కనీసం రోగులనైనా కొనఊపిరితో బట్టకట్టనీయకుండా మారణహోమం సాగుతుంటే మిగిలిన నెత్తురుటేరుల మట్టిని ఎవరైనా ఎలా పాలించగలుగుతారు? పాలించి ఏం సాధిస్తారు. ఇది కేవలం రాక్షసత్వం తప్ప మరేం కాదు. అగ్రరాజ్యం అమెరికా ఇదంతా ఏమీ పట్టనట్టు ప్రేక్షక పాత్ర వహించడమే కాకుండా తన మిత్రపక్షం ఇజ్రాయెల్‌కు అన్ని విధాలా అండదండలు అందిస్తోంది. ఇజ్రాయెల్‌కు, హమాస్ సంస్థకు గాజాలో సాగుతున్న యుద్ధంలో తక్షణం మానవతాయుతంగా కాల్పుల విరమణను పాటించాలంటూ ఐక్యరాజ్యసమితి కొన్ని నెలల క్రితమే చొరవ తీసుకుని భద్రతా మండలిలో తీర్మానాన్ని ప్రతిపాదించగా వీటో అస్త్రం ద్వారా అమెరికా మోకాలడ్డడం ఎవరూ మర్చిపోలేదు. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఈ యుద్ధం ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా మారుతున్నదని హెచ్చరిస్తూ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. అత్యంత మానవ విషాదాన్ని అరికట్టడానికి ఐక్యరాజ్యసమితి అరుదుగా ప్రయోగించే నిబంధన కింద ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. 15 మంది సభ్యులు గల భద్రతా మండలిలో తీర్మానానికి అనుకూలంగా 13 మంది ఓటు వేయగా, బ్రిటన్ గైర్హాజరైంది. అమెరికా ఒక్కటే వీటోను ప్రయోగించి తీర్మానం అమలులోకి రాకుండా నీరు కారించింది. ఈ తీర్మానం అమలైతే హమాస్‌కే మేలు జరుగుతుందని ఆనాడు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు వితండవాదన లేవదీశాయి. ఇజ్రాయెల్‌పై మొదట హమాస్ జరిపిన దాడిలో 1700 మంది దుర్మరణం పాలయ్యారు. ఆ సమయంలో హమాస్ కొంత మంది ఇజ్రాయెలీలను బందీలుగా తీసుకెళ్లింది. ఇదంతా వాస్తవమే. కానీ బందీలను విడిపిస్తామని, హమాస్‌ను మట్టుబెడతామని ఇజ్రాయెల్ అప్పటి నుంచి సాగిస్తున్న దాడుల్లో ఎన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయారో ప్రపంచానికి తెలిసిందే. 1967 లో వారం రోజుల పాటు జరిగిన యుద్ధంలో తూర్పు జెరూసలెం సహా జోర్డాన్ నది పశ్చిమతీరం, గాజా ప్రాంతం ఇజ్రాయెల్ స్వాధీనమైపోయాయి. ఈ రెండు ప్రాంతాల్లోని పాలస్తీనియన్లు ఇజ్రాయెల్ దయాదాక్షిణ్యాల మీదనే బతుకుతున్నారు. వారికి గుర్తింపు పొందిన సొంత భూభాగమంటూ లేదు. ఇజ్రాయెల్, పాలస్తీనా దేశాలు రెండూ ఇరుగుపొరుగున శాంతియుత సహజీవనం సాగించేలా ఏర్పాటు జరగాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, అందుకు అమెరికా సహకరించడం లేదు. ఈ నేపథ్యంలో హమాస్ అవతరించి గాజా భూభాగంలోని పాలస్తీనియన్ల మద్దతు పొందుతోంది. అమెరికాలో అధికారంలోకి ఎవరు వచ్చినా అక్కడి యూదు ఓట్ల పరంగానూ, అరబ్ దేశాలను అణచి ఉంచే కుతంత్రం కోసం అంతర్జాతీయ రాజకీయాల్లో పైచేయి సాధించడం కోసం స్వతంత్ర పాలస్తీనా వ్యతిరేక వైఖరిని అమెరికా కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్ దురాక్రమణకు కొమ్ముకాస్తూ వస్తోంది. పాలస్తీనాకు స్వతంత్ర దేశాన్ని ఇవ్వనంత వరకు ఇలాగే పరస్పర దాడులు కొనసాగుతూ ఉంటాయి. మారణ హోమం, రక్తపాతం తరచుగా సంభవిస్తూనే ఉంటాయి. ఇజ్రాయెల్‌కు దాని మద్దతుదారులైన అమెరికా, పాశ్చాత్య దేశాలకు కావలసింది కూడా ఇదే. అంతర్జాతీయ రంగంలో అమెరికా బలం సన్నగిల్లితే కానీ ఇజ్రాయెల్ దారికి వచ్చే సూచనలు లేవు. మరోపక్క ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఎంతకాలం ఇంకా కొనసాగుతుందో చెప్పలేం. ఉక్రెయిన్ సొంత బలంతో కాకుండా అమెరికా నుంచి లభించే ఆయుధ సాయంతో రష్యాతో ఢీకొంటోంది. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా చైనా ఇరాన్‌కు మద్దతు ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పాలస్తీనియన్ల పరిస్థితి దయనీయంగా మారుతోంది.

# పంటల బీమాలో 'ప్రైవేటు'తో ప్రయోజనం లేదు!



అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఒక సమగ్ర పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పింది. ఈ హామీ అమలులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం తనదైన ప్రత్యేక ముద్రతో కూడిన పంటల బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించి రైతాంగాన్ని ఆదుకోవాలని నిర్ణయించింది. అంతేకాకుండా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పంటల బీమా పథకానికి రైతులు చెల్లించాల్సిన ప్రీమియం వాటాను కూడా ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని నిర్ణయించింది. రైతు మీద ఎలాంటి ఆర్థిక భారం లేకుండా అన్ని పంటలను పూర్తిస్థాయిలో సమగ్ర పంటల బీమా పథకం కింద తీసుకొచ్చి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు జరిగే నష్టానికి పరిహారాన్ని చెల్లించి రైతులలో ఆత్మస్థైర్యాన్ని నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకుంది. గతంలో అమలు చేసిన వివిధ పంట బీమా పథకాలను మూడు దశలుగా విశ్లేషిద్దాం. మొదటి దశ (1985ఒ2000). 1972లో మొదటిసారి గుజరాత్ రాష్ట్రంలో పత్తి పంటతో మొదలైన పంటల బీమా పథకం ప్రయోగాత్మకంగా పరిమితంగా కొన్ని రాష్ట్రాల్లో అమలు చేసిన తర్వాత పూర్తిస్థాయి పంటల బీమా పథకం 1985లో మొదలైంది. ఆనాటి ప్రధాని రాజీవ్‌గాంధీ ముందు చూపుతో సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకువచ్చి 16 ప్రధాన వ్యవసాయ రాష్ట్రాలకు విస్తరింపజేసి అన్ని ప్రధాన పంటలకు వర్తింపచేశారు. ఈ పథకాన్ని ప్రభుత్వ రంగంలోని జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అమలు చేశారు. ఈ కాలంలో సుమారు ఏడు కోట్ల 63 లక్షల మంది రైతులు పంటల బీమా పరిధిలోకి రావడంతో పాటు సుమారుగా రూ.2,319 కోట్ల నష్టపరిహారాన్ని పొందారు. అయితే మొత్తం బీమా సంస్థకు చెల్లించిన ఇన్సూరెన్స్ ప్రీమియం కేవలం రూ.400 కోట్లు మాత్రమే. అనగా రైతులు, రైతుల తరఫున ప్రభుత్వం చెల్లించిన మొత్తం ప్రీమియం కంటే వచ్చిన నష్టపరిహారం సుమారుగా ఐదు రెట్లు ఎక్కువ. రెండవ దశ (2001ఒ2015). పంటల బీమా పరిధిని మరింత విస్తరించి జాతీయ వ్యవసాయ బీమా పథకం 2001లో భారతదేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన పంటలకు విస్తరింప చేశారు. ఈ దశలోనే పంటల బీమా అమలు ప్రాముఖ్యతను గుర్తించి 'భారత వ్యవసాయ బీమా కంపెనీ' (అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా) అనే స్వతంత్ర సంస్థను 2002లో ఏర్పాటు చేసి ఈ సంస్థ ద్వారా ఈ జాతీయ పంటల బీమా పథకాన్ని 2015 వరకు అమలు చేశారు. అయితే, ఈ దశలోనే 2010ఒ11 ప్రాంతంలో అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీతో పాటు ప్రైవేట్ సంస్థలను కూడా పంటల బీమా రంగంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రయోగాత్మకంగా రెండు సంవత్సరాలు (2011ఒ12, 2012ఒ13) కొన్ని రాష్ట్రాల్లో కొన్ని పంటలకు సవరించిన పంటల బీమా పథకాన్ని అమలు చేశాక, ఈ పథకం ద్వారా రైతులకు ప్రయోజనం లేదని భావించి 2013లో నిలిపివేశారు. ఎందుకంటే ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో అమలైన సవరించిన పంటల బీమా పథకం ద్వారా చెల్లించిన నష్టపరిహారం కేవలం రూ.237కోట్లు మాత్రమే, కానీ సేకరించిన ప్రీమియం దాదాపు రూ.825కోట్లు. మరోవైపు భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అమలు చేసిన జాతీయ వ్యవసాయ బీమా పథకం కింద ఇదే కాలంలో సేకరించిన ప్రీమియం రూ.7,565 కోట్లు అయితే రైతులకు చెల్లించిన నష్టపరిహారం రూ.25,000 కోట్లు. మూడవ దశ (2016 నుండి నేటి వరకు). కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చాక 2016లో ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని భారీ అంచనాలతో తీసుకువచ్చారు. ఈ పథకం అమలులో పంట బీమా రంగంలోకి ప్రైవేటు సంస్థలకు గేట్లు తెరిచారు. అంతేకాకుండా బీమా సంస్థలకు చెల్లించే ప్రీమియాన్ని గతంలో అమలు చేసిన పంట బీమా పథకాలతో పోలిస్తే రెండు నుంచి మూడు రెట్లు పెంచారు. దీని ఫలితంగా ఎన్నో ప్రైవేట్ సంస్థలు పంటల బీమా రంగంలోకి పుట్టగొడుగుల్లాగా పుట్టుకొచ్చాయి. ఇటీవల ఒక నివేదికలో 2020ఒ23 మధ్య కాలంలో భారతదేశంలో మొత్తం ప్రీమియం రూపంలో సుమారు రూ.28,000 కోట్లు వివిధ బీమా సంస్థలకు చెల్లించినట్లు, అదే కాలంలో కేవలం రూ.8000 కోట్లు మాత్రమే ఈ బీమా సంస్థలు రైతులకు నష్టపరిహారం రూపంలో తిరిగి చెల్లించినట్లుగా తెలుస్తుంది. దీన్నిబట్టి పంటల బీమా రంగంలోని ప్రైవేట్ సంస్థలు ఏ విధంగా లాభాలు ఆశిస్తున్నాయో అర్థం అవుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ పథకాన్ని 2019 వరకు నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో అమలు చేసింది. ఒకవైపు రైతుల వాటా మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం వాటాల కింద ప్రీమియం రూపంలో ఈ ప్రైవేట్ సంస్థలకు వేల కోట్లు ధారాదత్తం చేయబడ్డాయి. ఇదే కాలంలో, తెలంగాణలోని రైతాంగానికి ఏ ప్రైవేట్ సంస్థ కూడా ఎలాంటి పంట నష్టపరిహారం ఆశించినట్టుగా చెల్లించలేదు. దీనిని నెపంగా చూపించి ప్రత్యామ్నాయ పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టకుండా నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నుంచి పంటల బీమా పథకాన్ని పూర్తిగా నిలిపివేసింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన పంటల బీమా పథకానికి ఈ అనుభవాలను ఒక గీటురాయిగా పరిగణించాలి.

ప్రస్తుత వానాకాలంలో వరి పంట సుమారు 50 లక్షల ఎకరాలు, పత్తి 42 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 5 లక్షల ఎకరాలు, మిరప లక్ష ఎకరాలలో సాగు చేస్తున్నట్టుగా అంచనాలు వస్తున్నాయి. దీని ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన నూతన పంటల బీమా పథకానికి రైతుల వాటా కింద సుమారు రూ.1600కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద మరో రూ.2000కోట్లు- మొత్తం సుమారు రూ.3600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం బీమా సంస్థలకి ప్రీమియం రూపంలో ప్రతి ఏటా చెల్లించాలి. అదేవిధంగా ఒకవేళ కేంద్రం రూపొందించిన ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని యథావిధంగా అమలు చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వం వాటా కింద మరో రూ.2000కోట్లు బీమా సంస్థలకు నేరుగా చెల్లించాలి. అనగా తెలంగాణలో రైతాంగాన్ని పూరిస్థాయిలో పంటల బీమా పరిధిలోకి తీసుకురావాలంటే సుమారుగా రూ.5,600కోట్లు మొత్తం ప్రీమియం రూపంలో బీమా సంస్థలకు చెల్లించాలి. అయితే ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని యథావిధిగా అమలు చేసి ప్రీమియంలో కేంద్ర ప్రభుత్వ వాటా కూడా పొందాలంటే ప్రైవేట్ రంగ సంస్థలను విధిగా భాగస్వామ్యం చేయాలి. టెండర్ విధానం ద్వారా బీమా సంస్థలను ఎంపిక చేయాలి. ఇదే జరిగితే ప్రైవేట్ సంస్థలు సాధ్యమైనంత వరకు తక్కువ ప్రీమియంతో టెండర్ దక్కించుకొని పంటల బీమా పథక ప్రయోజనాలను రైతాంగానికి దక్కకుండా వివిధ అనైతిక పద్ధతులు, షరతులతో రైతాంగాన్ని నట్టేట ముంచే ప్రమాదం ఉంది. గతంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అమలైన పంటల బీమా పథకాలు చెబుతున్న అనుభవాలు కూడా ఇవే. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పంటల బీమా పథకం ద్వారా రైతులకు నిజంగా ప్రయోజనం జరగాలంటే ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించి రాష్ట్ర ప్రభుత్వం తనదైన ప్రత్యేక ముద్రతో ఈ పథకాన్ని భారత ప్రభుత్వ రంగ సంస్థ అయిన అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అమలు చేయాలి. ఒకవేళ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా పంటల బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటే కేంద్ర ప్రభుత్వం ప్రీమియంలోని తన వాటాను ఈ ప్రభుత్వ రంగ బీమా సంస్థకు చెల్లించదు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా, రైతుల వాటాతో కూడిన ప్రీమియంతో (సుమారు రూ.3600 కోట్లతో) ఎలాంటి టెండర్ విధానం అవసరం లేకుండా అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ భాగస్వామ్యంతో రైతులకు మరింత ప్రయోజనం కలిగించే విధంగా పంటల బీమా పథకం అమలు చేసే అవకాశం ఉంది. ఒకవేళ నష్టపరిహారం కనుక రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే మొత్తం ప్రీమియం కంటే తక్కువ ఉన్నట్టయితే, ఆ మిగులు ప్రీమియంలో (కంపెనీ లాభం) సింహభాగాన్ని తిరిగి అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే అవకాశం కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా విధివిధానాలను రూపొందించి ప్రయోజనాత్మకమైన ప్రత్యామ్నాయ పంటల బీమా పథకాన్ని తీసుకొస్తుందని ఆశిద్దాం.